


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 179 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 06 మంగళవారం ఆగస్టు 2024 పేజీలు: 17 వెల: రూ. 6/-

# ఈ సారైన కల నెరవేరుతుందా?



కృష్ణా నదిలో వరద నీటిని శ్రీశైలం రిజర్వాయర్ నుంచి సొరంగం మార్గంలో జిల్లాకు తరలించే ఈ ప్రాజెక్టుకు నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా 2005 లో శంకుస్థాపన చేశారు.ఈ ప్రాజెక్టులో 44 కిలోమీటర్ల నిడివిలో సొరంగం తవ్వాల్సి ఉంటుంది. రూ.1920 కోట్ల అంచనా వ్యయంతో మొదలైన ఈ ప్రాజెక్టు తాజా అంచనా రూ.3152 కోట్లకు చేరింది. పనుల పూర్తికి రూ.4468 కోట్లు అవసరమని ఇరిగేషన్ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. కాగా, రాష్ట్ర తాజా బడ్జెట్లో శ్రీశైలం సొరంగం మార్గానికి రూ.800 కోట్లు కేటాయించడంతో పనులు వేగవంతంగా జరుగుతాయన్న ఆశాభావం వ్యక్తం అవుతోంది.కృష్ణా నదిలో వరద నీటిని శ్రీశైలం రిజర్వాయర్ నుంచి సొరంగం మార్గంలో జిల్లాకు తరలించే ఈ ప్రాజెక్టుకు నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా 2005 లో శంకుస్థాపన చేశారు.ఈ ప్రాజెక్టులో 44 కిలోమీటర్ల నిడివిలో సొరంగం తవ్వాల్సి ఉంటుంది. రూ.1920 కోట్ల అంచనా వ్యయంతో మొదలైన ఈ ప్రాజెక్టు తాజా అంచనా రూ.3152 కోట్లకు చేరింది. పనుల పూర్తికి రూ.4468 కోట్లు అవసరమని ఇరిగేషన్ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

### నిండుకుండను తలపిస్తున్న శ్రీశైలం రిజర్వాయర్
### శ్రీశైలం ఎడమగట్టు కాల్వ పై ఆశలు
### దశాబ్దాల కాలంగా అడుగు ముందుకు పడని ఎస్ఎల్‌బిసి పనులు
### అసెంబ్లీలో నిధుల కేటాయింపుపై చిగురిస్తున్న ఆశలు
### రూ.800 కోట్ల సరిపోవంటున్న సీపీఎం

**ఎడిటర్ అనిల్ కుమార్ ఆగస్టు 5,** భూగర్భ జలాల్లో అత్యధికంగా ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతంగా నల్గొండ జిల్లా గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కింది. సాగునీటి సమస్య వల్ల భూగర్భ జలాలపై ఆధారపడే ఇక్కడ రైతాంగానికి, అదే మాదిరిగా ఫ్లోరైడ్ నీటితో శరీరాలు అష్టవంకరలు తిరిగిన బాధితులకు సురక్షితమైన ఉపరితల సాగునీటిని అందించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టులు నిరాశపరుస్తున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు దశాబ్దాల అలుపెరగని పోరాటాల ఫలితంగా శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్.ఎల్.బి.సి) ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని దేవరకొండ, మునుగోడు, నాగార్జున సాగర్, మిర్యాలగూడెం, నల్గొండ, నకిరేకల్ ఆరు నియోజకవర్గాలు అంటే, సగం జిల్లాకు ఈ ప్రాజెక్టు ద్వారా 3 నుంచి 4 లక్షల ఎకరాలకు సాగునీరు

మిగతా 2లో

# రొమ్ములపై తంతరా ?

### తెలంగాణలో లాఠీ పోలీసింగ్
### పోలీసుల వ్యవహారంతో సమాజం తలదించుకునేలా
### దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగం దారుణం
### ఆర్ఎస్పీ ప్రవీణ్ ఆగ్రహం



షాద్‌నగర్ పట్టణంలోని సర్కారు దవాఖానలో చికిత్స పొందుతున్న దళిత మహిళ సునీతను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్‌రెడ్డి, సురభి వాణిదేవి, మాజీ ఎమ్మెల్యే వై అంజయ్యయాదవ్, మాజీ ఎంపీ మంద జగన్నాథం, జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ ఈటె గణేశ్‌తో కలిసి సోమవారం పరామర్శించారు.

2

# మరో 3 రోజులు వర్షాలు

మరో 3 రోజులు వర్షాలు రాష్ట్రంలో రానున్న మూడు రోజులు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా నేడు, రేపు ఈదురు గాలుల ప్రభావం ఉంటుందని తెలిపింది.

2



# స్పీకర్ చర్యలు తీసుకోరా?

### ఫిరాయింపులపై ఏజీని ప్రశ్నించిన హైకోర్టు

పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేల విషయంలో చర్యలు లేకపోవడంపై రాష్ట్ర హైకోర్టు తీవ్రంగా స్పందించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలకు తాము ఆదేశాలు జారీచేసే వరకు స్పీకర్ నిర్ణయం తీసుకోరా? అని అడ్వకేట్ జనరల్‌ను ప్రశ్నించింది.

2



# హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ క్యాంపస్

### 15 వేల మంది యువతకు ఉద్యోగాలు
### కంపెనీ ప్రతినిధి బృందంతో ప్రభుత్వం ఒప్పందం



హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. ఈ కొత్త సెంటర్‌ను 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయడంతో పాటు సుమారుగా దాదాపు 15 వేల మంది యువతకు ఉద్యోగాలు రానున్నాయి. అమెరికాలో ఆ కంపెనీ ప్రతినిధులు సిఎం రేవంత్‌రెడ్డి బృందంతో చర్చలు జరిపారు.

2

# తెలుగు రాష్ట్రాల్లో దారుణాలు

### హైదరాబాద్‌లో ఏపీకి చెందిన ఓ మహిళపై అత్యాచారం
### ఆంధ్రాలో ఐదేళ్ల చిన్నారిపై అఘాయిత్యం
### కేసు నమోదు చేసి దార్యాప్తు చేస్తున్న పోలీసులు

**హైదరాబాద్, ఆగస్టు 5**
తెలుగు రాష్ట్రాల్లో దారుణాలు చోటు చేసుకున్నాయి. ఏపీలోని ఏలూరు జిల్లాలో తల్లిదండ్రుల మధ్య రాత్రి నిద్రిస్తోన్న బాలికను ఎత్తుకెళ్లిన నిందితుడు అత్యాచారానికి పాల్పడ్డారు. అటు, రాజధాని హైదరాబాద్‌లోనూ ఏపీకి చెందిన ఓ మహిళను ఇంట్లో బంధించిన తోటి ఉద్యోగి అత్యాచారం చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని ఏలూరు జిల్లా నూజివీడు మండలంలో తల్లిదండ్రుల మధ్య నిద్రిస్తోన్న ఓ ఐదేళ్ల చిన్నారిని గుర్తు తెలియని వ్యక్తి ఆదివారం అర్ధరాత్రి ఎత్తుకెళ్లాడు. సమీపంలోని పామాయిల్ తోటలోకి తీసుకెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టాడు. అనంతరం అక్కడే చిన్నారిని వదిలేసి పరారయ్యాడు. ఉదయం పాప కోసం వెతికిన కుటుంబ సభ్యులు తోటలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న చిన్నారిని గుర్తించి భయాందోళనకు గురయ్యారు. వెంటనే ఆమెను నూజివీడు ప్రభుత్వాస్పత్రికి తరలించగా.. లైంగిక దాడి జరిగినట్లు వైద్యులు నిర్ధారించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో విజయవాడ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



**ఘటనపై మంత్రి పార్థసారథి ఆగ్రహం**
బాలికపై అత్యాచార ఘటనను రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రంగా ఖండించారు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులను ఆదేశించారు. బాలికకు వైద్య సహాయం అందించాలని అధికారులకు నిర్దేశించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.

**హైదరాబాద్‌లోనూ దారుణం**
తెలంగాణలోని హైదరాబాద్‌లోనూ దారుణం జరిగింది. ఓ మహిళను రూమ్‌లో బంధించిన తోటి ఉద్యోగి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఏపీ అనంతపురం జిల్లాకు చెందిన ఓ మహిళ ఉద్యోగ రీత్యా నగరానికి వచ్చింది. అయితే సదరు మహిళకు ఉండటానికి రూమ్ లేకపోవడంతో ఇల్లు వెతకడంలో సాయం చేస్తానని

మిగతా 2లో

# కెసిఆర్‌కు నోటీసులు

### విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు



**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో వైఫల్యాలపై విచారణ నిమిత్తం సెప్టెంబర్ 5న విచారణ కోసం హాజరు కావాలంటూ భూపాలపల్లి కోర్టు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు నోటీసులు జారీ చేసింది. ఆయనతో పాటు మరికొందరికీ నోటీసులిచ్చింది. రూ.లక్ష కోట్ల వ్యయం చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు నాటి కెసిఆర్ సర్కారే కారణమని, దీనివల్ల భారీగా ప్రజా ధనం దుర్వినియోగం అయిందని, కాళేశ్వరం ప్రాజెక్టు

మిగతా 2లో

## తెలుగు రాష్ట్రాల్లో దారుణాలు

సంతోష్ చైతన్య అనే తోటి ఉద్యోగి నమ్మించాడు. నగరంలో తనతో పాటు తల్లి, చెల్లి ఇంట్లో ఉంటారని నమ్మబలికాడు. ఇల్లు దొరికే వరకూ తన ఇంట్లో ఉండాలని చెప్పాడు. అతని మాటలు నమ్మిన మహిళ ఇంటికి వెళ్లేసరికి ఇంట్లో ఎవరూ లేకపోవడాన్ని గమనించింది.

ఇదే విషయమై సంతోష్ చైతన్యను ప్రశ్నించగా మహిళను బంధించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆమె గొడవ చేయగా పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. కొన్ని రోజుల తర్వాత ఆమెను బయట వదిలిపెట్టాడు. అనంతరం బాధిత మహిళ ఎన్నిసార్లు కాల్ చేసినా సంతోష్ ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. మోసపోయినట్లు గ్రహించిన బాధితురాలు పోలీసులను ఆశ్రయించి సదరు వ్యక్తిపై ఫిర్యాదు చేసింది. పోలీసులు దీనిపై విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

## కెసిఆర్‌కు నోటీసులు

లక్ష్యమే దెబ్బతిందని, దీనిపై సమగ్ర విచారణ చేయాలంటూ పిటిషనర్ నాగవెల్లి రాజలింగమూర్తి భూపాలపల్లి ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. బ్యారేజీ దెబ్బతి న్న అంశంపై సమగ్ర విచారణ చేయాలంటూ పో లీసు ఉన్నతాధికారులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పిటిషనర్ వెల్లడించారు. కాళేశ్వరం ఎత్తిపోతల్లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు నాటి మం త్రి హరీశ్‌రావు, నీటి పారుదల శాఖ కార్యదర్శి రజత్ కుమార్, అప్పటి సిఎంఒ కార్యదర్శి స్మితా సబర్వాల్, అప్పటి చీఫ్ ఇంజనీర్లు, మేఘా సంస్థ నిర్మాణదారులు భాగమేనని, వీరందరిపై విచారణ చేపట్టి శిక్షించాలని పిటిషనర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

ప్రాజెక్టు వ్యయాన్ని పెంచి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, నిర్మాణానికి ముందు కనీసం సాయి ల్ టెస్ట్ కూడా చేయలేదని పిటిషనర్ ఆరోపించారు. పదే పదే డిజైన్లు మార్చారని, నిర్మాణంలో ఎక్కడా నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని పేర్కొన్నారు. వర్షాలు, వరదల ముందు, ఆ తర్వాత చేయాల్సిన పరీక్షలను, తనిఖీలను చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని గుర్తు చేశారు. మేడిగడ్డ నిర్మాణానికి సంబంధించిన పలు టెక్నికల్ అంశాలను డ్యామ్ సేఫ్టీ అథారిటీ కోరినా ఇవ్వకుండా లోపాలను దాచే ప్రయత్నం చేశారని పిటిషనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన భూపాలపల్లి కోర్టు, ఈ అంశంలో విచారణ నిమిత్తం సెప్టెంబర్ 5వ తేదీన హాజరు కావాలంటూ కెసిఆర్, హరీశ్ రావులతో పాటు మొత్తం 8 మందికి నోటీసులు జారీ చేసింది. అయితే, తొలుత ఫస్ట్ క్లాస్ ప్రిన్సిపల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ వేశానని, తన పిటిషన్‌ను కొట్టివేసిందని, దానికి కారణాలను కూడా తనకు తెలియజేయలేదని, విధిలేని పరిస్థితుల్లో హైకోర్టును ఆశ్రయించానని, ఆ తర్వాత రివిజన్ పిటిషన్‌ను జిల్లా కోర్టులో దాఖలు చేయాల్సిందిగా సూచించడంతో ఇప్పుడు దాఖలు చేయాల్సి వచ్చిందని రాజలింగమూర్తి పేర్కొన్నారు.

## మరో 3 రోజులు వర్షాలు

**హైదరాబాద్, ఆగస్టు 5 ):** రాష్ట్రంలో రానున్న మూడు రోజులు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా నేడు, రేపు ఈదురు గాలుల ప్రభావం ఉంటుందని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా గత 24 గంటల్లో నిర్మల్ జిల్లా బాసరలో అత్యధికంగా 4.08 సెం.మీ వర్షపాతం నమోదైందని వెల్లడించారు.

## ఈ సారైనా కల నెరవేరుతుందా.,...

516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరు అందించే లక్ష్యంతో మొదలైన శ్రీశైలం సొరంగం ప్రాజెక్టు (ఎస్.ఎల్.బి.సి ప్రాజెక్టు) పనులు గడిచిన దశాబ్ద కాలంగా అడుగు ముందుకు పడలేదు. కృష్ణా నదిలో వరద నీటిని శ్రీశైలం రిజర్వాయర్ నుంచి సొరంగం మార్గంలో జిల్లాకు తరలించే ఈ ప్రాజెక్టుకు నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా 2005 లో శంకుస్థాపన చేశారు.ఈ ప్రాజెక్టులో 44 కిలోమీటర్ల నిడివిలో సొరంగం తవ్వాల్సి ఉంటుంది. రూ.1920 కోట్ల అంచనా వ్యయంతో మొదలైన ఈ ప్రాజెక్టు తాజా అంచనా రూ.3152 కోట్లకు చేరింది. పనుల పూర్తికి రూ.4468 కోట్లు అవసరమని ఇరిగేషన్ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. కాగా, రాష్ట్ర తాజా బడ్జెట్లో శ్రీశైలం సొరంగం మార్గానికి రూ.800 కోట్లు కేటాయించడంతో పనులు వేగవంతంగా జరుగుతాయన్న ఆశాభావం వ్యక్తం అవుతోంది.శ్రీశైలం రిజర్వాయర్ వెనుక నుంచి తవ్వే సొరంగం ద్వారా జిల్లాకు నీరివ్వాలి. 44 కిలోమీటర్ల నిడివిలో రెండు సొరంగాలను తవ్వాల్సి ఉంటుంది. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి వచ్చే టన్నెల్ 1, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మన్నెవారిపల్లి వద్ద పూర్తవుతుంది. దీని నిడివి 43.5 కిలోమీటర్లు. ఇందులో ఇంకా 9 కిలోమీటర్ల సొరంగం పనులు పెండింగులో ఉన్నాయి. నల్గొండ జిల్లా చందంపేట మండలం తేల్దేవర్ పల్లి వద్ద టన్నెల్ 2 ప్రారంభమై నేరెడుగొమ్ము వద్ద పూర్తవుతుంది. ఈ సొరంగం నిడివి 7 కిలోమీటర్లు. మొత్తంగా ఈ ప్రాజెక్టు పరిధిలో మరో 10 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తయితే కానీ నీరందే పరిస్థితి కనిపించడం లేదు. రెండు టన్నెల్స్ పనులు రెండు వైపులా మొదలు పెడితే నెలకు 300 మీటర్ల చొప్పున 33 నెలల పాటు నిరంతరాయంగా పనులు చేస్తేనే పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండుకుండను తలపిస్తోంది. ఇప్పటికే శ్రీశైలం నుంచి దిగువకు కృష్ణా నదిలోకి అన్ని గేట్లు ఎత్తి దాదాపు 4 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం పూర్తిగా నిండి ఉండడంతో టన్నెల్ 1 లోకి సీపేజీ నీరు చేరుతుండడంతో వాటిని మూడు దశల్లో 20హెచ్.పి, 30 హెచ్.పి మోటార్లతో తోడి పోస్తున్నారు. దీనికే నెలకు సుమారు రూ.2 కోట్ల విద్యుత్ బిల్లులు అవుతున్నాయని కాంట్రాక్టు సంస్థ వాపోతోంది. దీనివల్ల పనులకూ అంతరాయం జరుగుతోంది. టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం) వస్తున్న మరమ్మతులు, ప్రభుత్వం నుంచి గతంలో పెద్దమొత్తంలో బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం వంటి కారణాలతో పనులుబాగా నెమ్మదించాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటించడం, ఈ ఏడాది బడ్జెట్ లో ఆరు ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తామని, వచ్చే ఏడాది మరో 12 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని పేర్కొని ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రాజెక్టుకు రూ.800 కోట్లు కేటాయించడంతో పనుల పూర్తిపై ఆశలు చిగురిస్తున్నాయి.నల్లగొండ జిల్లాలో సుమారు 3.20 లక్షల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు సాగునీరు ఇచ్చే శ్రీశైలం సొరంగం పనులు ఇరవై ఏళ్లయినా పూర్తికావడం లేదు. రూ.1925 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభమైన పనులు నేటికి రూ.4658 కోట్ల అంచనా వ్యయానికి చేరింది. 10 కి.మీ. సొరంగం తవ్వాల్సి ఉంది. బడ్జెట్‌లో కేటాయించిన రూ. 800 కోట్లు సరిపోవు, ఎక్కువ నిధులు ఇచ్చి పనుల పూర్తికి కాలపరిమితి నిర్ణయించాలి, పర్యవేక్షణ కమిటీని వేయాలి..” అని సీపీఎం నాయకత్వం ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరింది

## రొమ్ములపై తంతరా ?

షాద్‌నగర్, ఆగస్టు 5: షాద్‌నగర్ పట్టణంలోని సర్కారు దవాఖానలో చికిత్స పొందుతున్న దళిత మహిళ సునీతను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్‌రెడ్డి, సురభి వాణిదేవి, మాజీ ఎమ్మెల్యే వై అంజయ్యయాదవ్, మాజీ ఎంపీ మంద జగన్నాథం, జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ ఈటె గణేశ్‌తో కలిసి సోమవారం పరామర్శించారు.

పోలీసులు ప్రవర్తించిన తీరుపై బాధిత మహిళను అడిగి తెలుసుకుని దిగ్భ్రాంతి చెందారు.

దొంగతనం నెపంతో షాద్‌నగర్‌కు చెందిన దళిత మహిళ సునీతను పోలీసులు ఇష్టంవచ్చినట్టు కొట్టడం బాధాకరమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. మహిళా అని చూడకుండా ఆమె రొమ్ముళ్లపై పోలీసులు కాళ్లతో తన్నడం తీవ్రంగా కలిచివేసిందని, పోలీసులకు ఈ అధికారం ఎవ్వరిచ్చారని మండిపడ్డారు. నాలుగు రోజుల పాటు మహిళను ఇష్టానుసారం విచారణ పేరుతో కొడుతుంటే డీసీపీ, ఏసీపీ ఏం చేశారని ప్రశ్నించారు. మహిళలను రాత్రివేళ విచారించడం సరికాదనే విషయం పోలీసులకు తెలియదా? అని, విచారణ పేరుతో మహిళను, ఆమె భర్తను, కొడుకును దారుణంగా కొట్టడం నేరంకాదా? అని నిలదీశారు.

సీఎం రేవంత్‌రెడ్డి తమ్ముళ్ల కాన్వాయ్‌లకు రక్షణ కల్పిస్తున్న పోలీసులు, సామాన్యులకు మాత్రం రక్షణ కల్పించడం లేదని, రేవంత్‌రెడ్డి అండతోనే పోలీసులు రెచ్చిపోతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు అవమానాలకు గురవుతున్నా సీఎం స్పందించడం లేదని విమర్శించారు. అసెంబ్లీలో మహిళా ప్రజాప్రతినిధులను స్వయంగా ముఖ్యమంత్రే అవమానించేలా వ్యవహరిస్తే ఇక రాష్ట్రంలో మహిళల పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదన్నారు. దళిత మహిళ సునీతకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో 40 వేల మంది పోలీసులను నియమించడంతో పాటు 11 లక్షల సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి శాంతిభద్రతలను బలోపేతం చేస్తే, నేటి సీఎం లా అండ్ ఆర్డర్‌ను నీరుగారుస్తున్నారని దుయ్యబట్టారు. అశ్వరావుపేట ఎస్ఐ పురుగుల మందు తాగి చనిపోయినా, భూపాలపల్లి ఎస్ఐ తోటి మహిళా కానిస్టేబుల్‌పై లైంగికదాడి చేసినా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని విమర్శించారు. షాద్‌నగర్ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

అనంతరం సబిత దవాఖాన ఆవరణలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా హత్యలు, లైంగికదాడులు, దోపిడీలు తప్ప ప్రజలకు రక్షణ కరువైందని మండిపడ్డారు. గత ప్రభుత్వం పోలీసులు, ప్రజలను సమన్వయం చేసుకుంటూ సేవలందించిందని, ఇప్పుడవి కనుమరుగయ్యాయని తెలిపారు. మహిళ అని చూడకుండా ఇష్టంవచ్చినట్టు కొట్టడం బాధాకరమని, పోలీసుల థర్డ్ డిగ్రీని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. దళిత మహిళను కొట్టిన పోలీస్ అధికారులను, సిబ్బందిని వెంటనే విధులనుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత మహిళకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు.

## స్పీకర్ చర్యలు తీసుకోరా?

**హైదరాబాద్, ఆగస్టు 5 :** పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేల విషయంలో చర్యలు లేకపోవడంపై రాష్ట్ర హైకోర్టు తీవ్రంగా స్పందించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలకు తాము ఆదేశాలు జారీచేసే వరకు స్పీకర్ నిర్ణయం తీసుకోరా? అని అడ్వకేట్ జనరల్‌ను ప్రశ్నించింది. నెలల కాలం గడిచిపోయిందని, అయినా స్పీకర్ ఎందుకు నిర్ణయం తీసుకోలేదని ఏజీని నిలదీసింది. కోర్టు ఆదేశాలు ఇవ్వాలన్న పిటిషన్లపై విచారణ పూర్తయ్యే వరకు స్పీకర్ నిర్ణయం తీసుకోరా? అని సందేహం వ్యక్తంచేసింది. ఇప్పటికే నెల గడిచిందని గుర్తు చేసింది. మరో మూడు నెలల వరకు కోర్టు తేల్చకపోతే అప్పటివరకు స్పీకర్ చర్యలు తీసుకోరా? అని ఏజీని నిలదీసింది. బీఆర్ఎస్ తరఫున ఎన్నికై కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), దానం నాగేందర్ (ఖైరతాబాద్), తెల్లం వెంకట్రావు (భద్రాచలం)పై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద, బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా దాఖలు చేసిన వ్యాజ్యాలపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీ విజయసేన్‌రెడ్డి సోమవారం మరోసారి విచారణ జరిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. కోర్టులో పిటిషన్లు పెండింగ్లో ఉన్నంత కాలం స్పీకర్ నిర్ణయం తీసుకోరా అని అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డిని ప్రశ్నించారు. ఇవి రాజ్యాంగపరమైన విషయాలని, వాటిని కోర్టులు దాటవే య లేవని ఏజీ జవాబు చెప్పారు. స్పీకర్ వద్ద పిటిషన్ దాఖలు చేసిన పది రోజులకే పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారని చెప్పారు.

## హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ క్యాంపస్

హైదరాబాద్ : హైదరాబాద్‌లో కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటకు ముందుకొచ్చింది. ఈ కొత్త సెంటర్‌ను 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయడంతో పాటు సుమారుగా దాదాపు 15 వేల మంది యువతకు ఉద్యోగాలు రానున్నాయి. అమెరికాలో ఆ కంపెనీ ప్రతినిధులు సిఎం రేవంత్‌రెడ్డి బృందంతో చర్చలు జరిపారు. ఈ కంపెనీ ప్రతినిధి బృందం ప్రపంచ స్థాయిలో ఐటి రంగంలో పేరొందింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో భారీ విస్తరణ ఈ కంపెనీ ప్రణాళికలను రూపొందించింది. హైదరాబాద్‌లో దాదాపు 15 వేల మంది ఉద్యోగులకు పని కల్పించేలా ఈ కొత్త సెంటర్ నెలకొల్పనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఇరవై వేల మంది ఉద్యోగులుండేలా పది లక్షల చదరపు అడుగుల స్థలంలో ఈ సెంటర్ ను స్థాపించనుంది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, కంపెనీ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల సందర్భంగా ఈ ఒప్పందం జరిగింది.హైదరాబాద్‌లో తమ కంపెనీ విస్తరించటం సంతోషంగా ఉంది: కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్‌గత ఏడాది ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన సందర్భంగానే ఈ ఒప్పందానికి పునాదులు పడ్డాయి. సాంకేతికత, కొత్త ఆవిష్కరణలకు అభివృద్ధి కేంద్రంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందుకే కాగ్నిజెంట్ కంపెనీ హైదరాబాద్‌లో తమ కంపెనీ విస్తరణకు మొగ్గు చూపింది. టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా సత్తా చాటుకుంటున్న హైదరాబాద్‌లో తమ కంపెనీ విస్తరించటం సంతోషంగా ఉందని కాగ్నిజెంట్ సీఈఓ ఎస్.రవికుమార్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నెలకొల్పే కొత్త సెంటర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్‌లకు మెరుగైన సేవలందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఐటీ సేవలతో పాటు కన్సల్టింగ్‌లో అత్యాధునిక పరిష్కారాలను అందిస్తుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్, క్లౌడ్ సొల్యూషన్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందన్నారు.ఐటి రంగానికి మరింత అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగ్నిజెంట్ కంపెనీ కొత్త సెంటర్ ఏర్పాటుతో ప్రపంచ టెక్నాలజీ కంపెనీలన్నీ హైదరాబాద్‌ను తమ ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకుంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. కాగ్నిజెంట్ కంపెనీకి తమ ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని ప్రకటించారు. కొత్త సెంటర్ ఏర్పాటుతో వేలాది మంది యువతకు ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర టైర్-2 నగరాలలో కూడా ఐటీ సేవలను విస్తరించాలని ముఖ్యమంత్రి చేసిన సూచనకు కంపెనీ ప్రతినిధులు సానుకూలత వ్యక్తం చేశారు.

అక్షర విజేత

# ఘనంగా బిఎన్అర్ కె ఎస్ 21 వ వార్షికోత్సవం

**అక్షర విజేత గజ్వేల్ :** చరిత్ర నిర్మాణంలో కీలకమైన పాత్ర చాటిన వారే బిఎన్ అర్ కె ఎస్ సంఘం కార్మికులు అని బి.ఎన్.ఆర్.కె.ఎస్ గ్రామ అధ్యక్షులు లింగాల కనకయ్య అన్నారు.సోమవారం మండల పరిధిలోని పలుగుగడ్డ గ్రామంలో బిఎన్ అర్ కె ఎస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం 21 వ వార్షికోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. గ్రామ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం అధ్యక్షులు లింగాల కనకయ్య భవన నిర్మాణ రంగాల కార్మికుల సమక్షంలో జెండా ఆవిష్కరించారు.అంతకుముందు కార్మికులు కొబ్బరికాయలు కొట్టి పండుగల జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఎన్ ఆర్ కే ఎస్ సంఘం స్థాపించి నేటికీ 21 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా మండలంలో కిరాణా వర్తక సంఘంలో కమల్ల ఐలయ్య అధ్యక్షతన జరిగినప్పుడు కేవలం 18 మంది తో కలిసి మొదటి సమావేశం ఆగస్టు 05 సంవత్సరం 2003 న నిర్వహించి తాపీ కార్మిక సంఘం పేరును స్థాపించడం జరిగిందన్నారు. కార్మికుల వలస కాదని అనేక కార్మిక రంగాల రూపమని భావించి 23 జనవరి 2007 న సంగారెడ్డి పట్టణం లో మెదక్ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా తాపీ కార్మికుడి వలస కాదని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం గా పేరు మార్చబడిందన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం నాయకులు సభ్యులు కార్మికులు రామచంద్రం. నరసింహులు, ఎల్లేష్ ,కనకయ్య. ఆంజనేయులు. తిరుపతి, రవి, జహంగీర్, మల్లేశం, కనకయ్య, మహేష్, లక్ష్మణ్, కృష్ణ, నాగరాజు,కృష్ణ, కనకయ్య, చందు, వెంకట్, ఐలయ్య, వెంకటేష్, శేఖర్ కనకయ్య, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు న్యాయం చేయాలి

## బాటకు హద్దులు పెట్టాలి

## వెలికట్ట సిపిఎం కమిటీ డిమాండ్

**అక్షర విజేత కొండపాక** వెలికట్ట శివారులోని రైతులకు బాటలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బాటకు సర్వే చేసి హద్దులు చూపెట్టాలని సిపిఎం వెలికట్ట గ్రామ కమిటీ డిమాండ్ చేస్తూ సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల నరసయ్య మాట్లాడుతూ వెలికట్ట ఊర చెరువు నుండి మొదలుకొని విశ్వనాథ్ పల రవీందర్ నగర్ బిటి రోడ్డు వరకు రైలు కట్టకింద గతంలో బాట ఉండేది ఆ బాట రైలు కట్టకింద పోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రైలు కట్ట కింద నుండి బాట తీస్తామంటే కొందరు స్వార్ధ పూరితంగా అట్టి బాటను సాగు చేయడంతో బాట లేకుండా పోయిందని అన్నారు వెంటనే అధికారులు స్పందించి రైలు కట్ట కింద నుండి బాటకు సర్వే చేసి హద్దులు నిర్మించి ఇవ్వగలరని కోరారు లేనిపక్షంలో గ్రామ రైతులతో ఆందోళనకు దిగవలసి వస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కనకయ్య సిఐటియు నాయకులు బర్మ కొమురయ్య రైతులు పెరుగు అంజయ్య తదితరులు పాల్గొన్నారు




# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ప్రారంభం

**అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )**స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమము లో భాగంగా సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజవర్గం మర్కుక్ మండల పరిధిలోని స్వచ్ఛదనం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమం లో భాగంగా స్పెషల్ ఆఫీసర్ ఏ పీ డి బాలకృష్ణ, తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్, పాల్గొని పంచాయతి సెక్రటరీ శాంతి, ఆధ్వర్యంలో స్థానిక నాయకుల స్వయం సహాయక సంఘాలు యువజన సభ్యులతో సమావేశమై ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ శాంతి, స్పెషల్ ఆఫీసర్ ఏ పీ డి బాలకృష్ణ, మాట్లాడుతూ స్వచ్ఛందనం పచ్చదనం కార్యక్రమాలు ఈరోజు నుంచి 9వ తేదీ వరకు కొనసాగుతుంది దీనిలో భాగంగా ప్రతిరోజు దోమల పైన శానిటైజర్ మురికి కాలువలు శుభ్రపరచడం. దోమలు రాకుండా జాగ్రత్తలు చేపట్టవలసిన కార్యక్రమాల గురించి తెలియజేస్తూ ముఖ్యంగా వీధి కుక్కల వల్ల ముప్పుపై ఐఇసి ప్రచారం నిర్వహించాలి అలాగే గృహ స్థాయిలో చెత్తను వేరు చేయాలి. పారిశుద్ధం తోటలో పెంపకం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి డెంగ్యూ మరియు మలేరియా లపై ప్రచారం నిర్వహించాలి మనం తాగే నీరు ప్రతిరోజూ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ రెడ్డి, ఆశ వర్కర్లు , అంగన్వాడీ టీచర్లు, సి ఏ లు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



# 8న సమ్మెను జయప్రదం చేయండి.

## ఒక్కరోజు సఫాయి బందు

**అక్షర విజేత కొండపాక** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున డిపిఓ దేవకీదేవికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా (సిఐటియు) గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు.బకాయి వేతనాల పేరుతో విడుదల చేసిన గ్రాంట్ ను కార్మికులందరికీ పూర్తిగా చెల్లించాలని కోరారు. కార్మికులకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని,పి.ఆర్.సి పరిధిలోకి తీసుకురావాలని కోరారు.జీవో 51 సవరించి పాత పద్ధతి ప్రకారం కార్మికులను కొనసాగించాలి అన్నారు. ప్రమాదంలో మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షలు ప్రభుత్వమే ఇవ్వాలన్నారు.సహజ మరణానికి ఐదు లక్షలు ఇచ్చి దహన సంస్కరణలకు పదివేలు కాకుండా కనీసం 30వేలు ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఇతర సమస్యలు పరిష్కరించాలని 8న జరిగే సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య పాల్గొన్నారు.



# ఘనంగా స్వచ్ఛధనం పచ్చదనం



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని దోనకల్ గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారిని, మోర్తాడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.వో. లావణ్య,సీనియర్ కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో గ్రామ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అంగన్వాడి కార్యకర్తలు, స్వయం సహాయక గ్రూపు మహిళలు, ఉపాధి హామీ కూలీలు, ఆశ వర్కర్లు, ఏ.ఎన్.ఎంలు,యువకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం, పచ్చదనం ప్రతి ఒక్కరూ తమ గ్రామంలో, ఇంటి ముందు, ఇంటి ముందు రోడ్లపై, చెత్తాచెదారం లేకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని, ప్రభుత్వం ప్రజల సంరక్షణ కోసం చేపట్టిన కార్యక్రమంలో ఐదు రోజులపాటు ప్రతి ఒక్కరు విచ్చేసి తమ గ్రామాన్ని పరిశుభ్రత పచ్చదనం గ్రామంలో తీర్చిద్దాలని ఏ.వో. లావణ్య, కార్యదర్శి స్వప్న కోరారు. ఈకార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ నిర్వహించారు.

# శ్రావణ మాస పూజలు




**అక్షర విజేత కొండపాక** కుకునూరు పల్లి మండల కేంద్రంలో ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శ్రావణ సోమవార పర్వదినాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుకునూరుపల్లి గ్రామీణ వికాస్ బ్యాంకు ముందు అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో 300 మందికి అన్నదానం నిర్వహించి నారు .ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా విభాగం సభ్యులు మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగినది

# చొప్పదండితాసిల్దార్ నవీన్ కుమార్‌ను కలిసిన( చిన్ననాటి)పదవ తరగతి మిత్రులు

**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో, నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన పి నవీన్ కుమార్ ను, (చిన్ననాటి పదవ తరగతి మిత్రులైన) మండలంలోని ఆర్న కొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ తమ్మడి క కనుకరాజు, తమ్మడి రాజేందర్ లు మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్న వినోద్ కుమార్ ముద్రకోల

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ చేతుల మీదుగా సన్మానం

### . . . తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీ పి యు ఎస్)ఆధ్వర్యం లో పురస్కారాల అందజేత

**అక్షర విజేత, ఆర్మూరు** : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఇందురూ జిల్లా ఆధ్వర్యం లో 2024-25 సంవత్సరానికి గాను గురువందన(వ్యాస పూర్ణిమ) కార్యక్రమం లో భాగంగా జిల్లా లోని బస్వ గార్డెన్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.విద్యా రంగం లో విశిష్ట సేవలను గుర్తించి గురు వందనము (వ్యాస పూర్ణిమ) సందర్భంగా ప్రతి సంవత్సరము ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందజేయడం జరుగుతుంది .అందులో భాగంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. శ్రీ సరస్వతీ విద్యా మందిర్ ఆర్మూరు పాఠశాలలో ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న వినోద్ కుమార్ ముద్రకోల నీ కూడా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక చేసి నిజామాబాద్ అర్బన్ ఎం ఎల్ ఏ ధన్పాల్ సూర్య నారాయణ చేతుల మీదుగా సన్మానం చేసి పురస్కారాన్ని అందజేయడం జరిగినది.పురస్కారాన్ని అందుకున్న వినోద్ కుమార్ మాట్లాడుతూ తనకు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక చేసిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పరళి కృష్ణ వేణి కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నిజామాబాద్ అర్బన్ ఎం ఎల్ ఏ ధన్పాల్ సూర్య నారాయణ ,టి పి యు ఎస్ జిల్లా అధ్యక్షురాలు పరళి కృష్ణ వేణి ,ప్రధాన కార్య దర్శి భట్టు బద్రీనాథ్,వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధులకు ఆయుర్వేద చికిత్స శిబిరం

**అక్షర విజేత, మాక్లూర్ :** 70 సంవత్సరాల పైబడిన వృద్ధులకు గుత్ప గ్రామంలో ఆయుర్వేద చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో దీనిని ఏర్పాటు చేశారు.జిల్లా ఆయుర్వేద వైద్యులు నారాయణ రావు ముఖ్యాతితిగా పాల్గొని వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కొందరికి ప్రాథమిక చికిత్సలు చేసి అవసరమున్న ఆయుర్వేద ఔషధాలను అందించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద ఔషధాల పనితీరు గురించి ప్రజలకు వివరించారు. ముఖ్యంగా వృద్ధులకు ఈ ఔషధాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని గుర్తుచేశారు. ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆయుర్వేద చికిత్సపై అవగాహ కల్పిస్తూ రూపొందించిన కర పత్రాలను పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో డీపీఎం పద్మ,మాక్లూర్ వైద్యురాలు వరలక్ష్మి,ఫార్మసీస్ట్ ఉమారాని తదితరులు పాల్గొన్నారు.




# గ్రామంలో పలు సమస్యలపై వినతి పత్రం

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సన్మానం

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేరళ వరద బాధితులకు నిధి సేకరణ

**అక్షర విజేత వీపనగండ్ల:**వీపనగండ్ల మండల కేంద్రంలో పలు సమస్యలపై సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గ్రామాన్ని సందర్శించారు గ్రామంలో పలు వార్డులలో తిరుగుతూ ప్రజల ద్వారా సమస్యలను తెలుసుకొని ఆ సమస్యల పరిష్కరించడం కోసం సోమవారం నాడు గ్రామ ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి విక్రమ్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల కార్యదర్శి మురళి మాట్లాడుతూ గ్రామంలో పలు వార్డులలో డ్రైనేజ్ వ్యవస్థ లేక సిసి రోడ్లపై బురదగా మారింది. అదేవిధంగా కాలనీలో మురికి నీళ్లు చేరి పిచ్చి మొక్కలు పెరిగి దుర్వాసన వెదజల్లుతూ అపరిశుభ్రంగా కాలనీలు మారుతున్నాయని వారు అన్నారు. ఇదే కాకుండా కాలనీలో విద్యుత్ స్తంభాలకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలి. దోమల వల్ల విష జ్వరాలు అధికంగా గ్రామ ప్రజలకు వస్తున్నాయి కాబట్టి రాత్రి వేళల్లో దోమల నివారణ కోసం ఫాగింగ్ ఏర్పాటు చేయాలని వారు తెలిపారు. వెంటనే సిపిఎం వీపనగండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కేరళ వరద బాధితుల సహాయ నిధి సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 3,600 రూపాయలు నిధి సేకరించడం జరిగింది. ఈ డబ్బులు కేరళ వరద బాధితులకు పంపిస్తామని సిపిఎం మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి తెలిపారు.అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన బత్తుల ఆదయ్య,సరోజల కుమారుడు పంచాయతీ రాజ్ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా ఉద్యోగం సాధించాడు. విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ శ్రేణులు సోమవారం నాడు బత్తుల విజయ్ కుమార్ యాదవ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జక్కుల ఆశన్న, రైతు సంఘం నాయకులు ఈశ్వర్,వార్త విలేఖరి బాలస్వామీ,మండల కమిటీ సభ్యులు సిహెచ్ వెంకటయ్య,ఎస్ఎఫ్ఐ నాయకులు రామకృష్ణ,బత్తుల రాముడు,వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని కాపాడుకుందాం

### . . 36 వ కార్పొరేటర్ మాస్టర్ శంకర్

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** పర్యావరణాన్ని కాపాడుకుందాం, ప్లాస్టిక్ నివారిద్దాం, స్వచ్ఛ దానం పచ్చ దానం అనే నినాదం తో 36 వ డివిజన్ లో నగర పాలక మున్సిపల్ సిబ్బంది తో కలసి డివిజన్ లో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 36 వ డివిజన్ కార్పొరేటర్ మాస్టర్ శంకర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారిద్దాం , పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదం తో మా డివిజన్ ప్రజలకు అవగాహనా కల్పించడం జరిగింది అని అన్నారు. డివిజనలోని ప్రజలు ప్లాస్టిక్ కి దూరంగా ఉండాలన్నారు. మన ఇంటి నుంచే ఈ కార్యక్రమాన్ని చేసుకుందాం అన్నారు. దయచేసి ప్రతి ఒక్కరు తడి, పొడి బుట్టాలని వాడి మీ ఇంటి వద్దకు వచ్చే మున్సిపల్ వాహనంలోనే చెత్త వేయాలని కోరారు మున్సిపల్ సిబ్బంది వార్డు అధికారి గంగారాం, జవాన్ ప్రదీప్, ఆర్ పి జ్యోతి, కృష్ణ వేణి, సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.




## మొక్కలు నాటిన గ్రామ కాంగ్రెస్ నాయకులు, మండల అధికారులు



**అక్షర విజేత, మోర్తాడ్ :** మోర్తాడ్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయంలో రాష్ట్ర సీ.ఎం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన స్వచ్ఛ ధనం, పచ్చదనం కార్యక్రమాన్ని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మొక్కలు నాటడం జరిగిందని మోర్తా గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కం అశోక్, కొమురె శ్రీధర్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సందీప్, ఎం.పీ.డీ.వో తిరుమల,ఈ. జి.యస్. అధికారిని శకుంతల, కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు,సీ.సీ.లు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఉపాధి హామీ కూలీలు, జి .పి సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

### స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్




**అక్షర విజేత కొండపాక** పచ్చదనం పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఆ దిశగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు విధులను పరిశీలించి ప్రజలకు సూచనలు చేశారు. ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి ఉండాలని చెప్పారు. గ్రామంలో మురికి కాలువలను శుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలను పరిశుభ్రతతో ఉంచాలన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలన్నారు. గ్రామంలోని పలు వీధులను పరిశీలించి పాఠశాలలో శ్రమధానం నిర్వహించారు. అనంతరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులను అంశాలపై ప్రశ్నలు అడిగారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ ప్రియదర్శిని పలువురు జిల్లా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## తాసిల్దార్‌ను కలసిని మాల మహానాడు నాయకులు

**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి తాసిల్దార్ బాధ్యతలు చేపట్టిన పోనగంటి నవీన్ కుమార్ నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు మల మహానాడు మండల్ నాయకుల తరపున సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో కటికోల లక్ష్మణ్, సంబోజిసునీల్,భక్త కుమార్, నల్లాల సతీష్, వేల్పుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



అక్షర విజేత

# ఇండ్ల మధ్య ఉన్నటువంటి గోవులను తొలగించండి..!!

**దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు..!!**

**అధికారుల చుట్టూ తిరిగి అలసిపోయిన కాలనీవాసులు**

**అధికారులు వెంటనే స్పందించాలి..!!**



అక్షర విజేత వీపనగండ్ల:వీపనగండ్ల మండల కేంద్రంలో అమ్మాయి పల్లి రోడ్డు ప్రక్కన కొన్ని ఏళ్ల నుండి ఆ కాలనీ వాసులు దుర్వాసనతో విలవిలలాడుతూ అధికారుల చుట్టూ తిరిగి అలసిపోయారని కాలనీ వాసులు చెప్పుకొస్తున్నారు. గోవులను ఇక్కడే ఉంచి పెండదిప్పలను ఇండ్ల చుట్టే ఏర్పాటు చేయడం వల్ల వర్షం వచ్చిన సమయంలో నీళ్లు మొత్తం పెండదిప్పల మధ్యలో నిలిచి అనేకమైన విష జ్వరాలు వచ్చే విధమైన దోమలు స్థావరాలను ఏర్పాటు చేసుకొని కాలనీవాసుల ఇండ్లలోకి వచ్చి కుట్టడం జరుగుతుందని కాలనీవాసులు చెప్పుకొస్తున్నారు. ఇదే కాకుండా చిన్న జీవులైనటువంటి ఏమైనా చనిపోతే ఈ పెంటదిప్పల్లోనే బుడ్చి పెడతాడు. ఇలా చేయడం వల్ల వాసన నుండి కాలనీవాసులం అన్నం తినలేని పరిస్థితిలో ఉన్నామని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు పట్టించుకోవడంలేదని వాళ్ళ గోడు వెల్ల పోశారు. ఈ సందర్భంగా కాలనీవాసిని అయినటువంటి కానమోని బుడ్డమ్మ మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల నుండి ఇక్కన్నే పెండదిప్పలు ఏర్పాటు చేయడం జరిగింది. చిన్న చిన్న జంతువులు కోళ్లు కుక్కలు ఏవైనా చనిపోతే ఈ పెండదిప్పంలోనే బుడుచుతారని చెప్పుకొచ్చారు. వర్షం పడితే ఈ చుట్టూ ప్రక్కన ఉన్నటువంటి ఇండ్లలో విపరీతమైన దోమలు ఇండ్లలోకి చొచ్చుకొస్తాయని ఆమె మొర్ర పెట్టుకున్నారు. ఇదే కాకుండా గోవులకు మేత లేక పడుకోవడానికి స్థావరం లేక ఆ బుడదలోని ఇబ్బందులు పడుతూ వాటి ఘోష చూడలేకపోతున్నాము. కాబట్టి ఈ గ్రామ ప్రత్యేక అధికారి



అయినటువంటి తహసిల్దార్ వరలక్ష్మి ఈ గోవులను గోశాలకు పంపే విధంగా చూసి కాలనీవాసులు పడుతున్నటువంటి గోస నుండి విముక్తి చేయాలని ఆమె కోరుతున్నారు.

# ఆటో నగర్ లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నగరంలోని 31వ డివిజన్ ఆటో నగర్ లో ఇంచార్జి కార్పొరేటర్ మహ్మద్ మునావార్ అలీ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మునావార్ ఆలీ ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, పలుచోట్ల మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 5 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం కింద ఆయా ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పెద్దఎత్తున మొక్కలు నాటాలన్నారు. సీజనల్, అంటువ్యాధుల నివారణకు ఈ ప్రాంత ప్రజలు ముఖ్యంగా మహిళలు ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటింటి చెత్తను మున్సిపల్ కార్పొరేషన్ వాహనాలకు అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంటి ముందు నీరు చేరడం, కాలువలు శుభ్రం చేయకపోవడం వల్ల ఎల్సా దోమలు వృద్ధి చెంది వర్షాకాలంలో అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, కలరా వ్యాప్తి చెందుతాయన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహిపాల్, రిసోర్స్ పర్సన్ ఆసియా యాస్మిన్, మున్సిపల్ సిబ్బంది, కాలనీ మహిళలు పాల్గొన్నారు.




# చేబర్తి గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం

అక్షర విజేత గజ్వేల్ (మర్కుక్ )స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమము లో భాగంగా సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజవర్గం మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమం భాగంగా స్పెషల్ మండల ఎమ్మార్వో ఆరిఫా ,పాల్గొని పంచాయతి సెక్రటరీ సిద్దేశ్వర్ , ఆధ్వర్యంలో స్థానిక నాయకుల స్వయం సహాయక సంఘాలు యువజన సభ్యుల విద్యార్థిని విద్యార్థులతో సమావేశమై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ సిద్దేశ్వర్ , స్పెషల్ ఆఫీసర్ ఆరిఫా , మాట్లాడుతూ స్వచ్ఛందనం పచ్చదనం కార్యక్రమాలు ఈరోజు నుంచి 9వ తేదీ వరకు కొనసాగుతుంది దీనిలో భాగంగా ప్రతిరోజు దోమల పైన శానిటైజర్ మురికి కాలువలు శుభ్రపరచడం. దోమలు రాకుండా జాగ్రత్తలు చేపట్టవలసిన కార్యక్రమాల గురించి తెలియజేస్తూ ముఖ్యంగా వీధి కుక్కల వల్ల ముప్పుపై ఐఇసి ప్రచారం నిర్వహించాలి అలాగే గృహ స్థాయిలో చెత్తను వేరు చేయాలి. పారిశుద్ధం తోటలో పెంపకం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి డెంగ్యూ మరియు మలేరియా లపై ప్రచారం నిర్వహించాలి మనం తాగే నీరు ప్రతిరోజూ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ర్యకం యాదగిరి , కొండ గణేష్, చెమ్మని రాజు, బబ్బురి అనిల్ కుమార్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు , అంగన్వాడీ టీచర్లు, సి ఏ లు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకునికి సన్మానం

అక్షర విజేత వీపనగండ్ల:పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిట్ ఇంజనీర్ గా ఉద్యోగం సాధించిన వీపనగండ్ల విద్యార్థి బత్తుల విజయ్ కుమార్ యాదవ్ ను యాదవ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.బత్తుల యాదయ్య,సరోజ దంపతుల కుమారుడు విజయ్ కుమార్ యాదవ్ ఇటీవల వెలువడిన ఏఈఈ నోటిఫికేషన్ ఫలితాలలో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో యువకుడిని అభినందిస్తూ సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎత్తం కృష్ణయ్య,యాదవ సంఘం యూత్ అధ్యక్షుడు మదుగని శివ యాదవ్ మాట్లాడుతూ విజయ్ కుమార్ యాదవ్ ఇంకా భవిషత్ లో ఉన్నతమైన స్థానంలో ఉండాలని అలాగే ఉద్యోగ వృత్తిలో మచ్చలేని ఉత్తమ ఆఫీసర్ గా ఎదగాలని, యువత నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎత్తం బాలస్వామి,ముంత శివ యాదవ్,అపోలో నారాయణ,వెంకటయ్య,రాజు,మహేష్,వెంకటేష్ యాదవ్,రమేష్ యాదవ్,కానమోని శ్రీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు...




అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ సీ.ఎం. రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేసిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి నాయకులు ముత్యాల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మోర్తాడ్ గ్రామంలోని పలు ప్రభుత్వ కార్యాలయంలో, వీధులలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి గిరి మాజీ గోపి, మండల కిసాన్ కేతు అధ్యక్షులు, మోర్తాడ్ సొసైటీ డైరెక్టర్ బూత్ పురం బద్దంమహిపాల్, మోర్తాడ్ కార్యదర్శి, పలువురు కాంగ్రెస్ నాయకులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాకరాపల్లి లో డెంగ్యూ కేసు నమోదు

**డి.యమ్.ఓ.బాస్కరావు.**



అక్షర విజేత కోటనందూరు.కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, కాకరాపల్లి గ్రామంలో అల్లూరి లోవరాజు అనే యువకుడికి డెంగ్యూ నిర్ధారణ కావడంతో జిల్లా మలేరియా అధికారి భాస్కరరావు, కోటనందూరు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ యామిని కావ్య, సబ్ యూనిట్ అధికారి మధు లు కలిసి ఈరోజ(సోమవారం )కాకరాపల్లి గ్రామంలో డెంగ్యూ సోకిన లోవరాజు ఇంటిని సందర్శించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఇరుగుపొరుగున ఉన్న సుమారు 42 గృహాలకు ఇండోర్ స్ప్రేయింగ్ (పైమత్రిన్) చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ విజయకుమార్, హెల్త్ అసిస్టెంట్ అప్పారావు, ఎంఎల్ హెచ్పి పద్మజ, ఏఎన్ఎం రత్నం, ఆశా కార్యకర్తలు లక్ష్మి, అపర్ణ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం,పచ్చదనం చేపట్టిన అధికారులు

అక్షర విజేత వీపనగండ్ల: వీపనగండ్ల మండల కేంద్రంలో సోమవారం నాడు స్వచ్ఛతనం,పచ్చదనం కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 5 నుండి 9వ తేదీ వరకు ప్రతిస్మాత్మకంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా సామాజిక ఆరోగ్య కేంద్రం నందు మొక్కలు నాటడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల చేత అధికారులు సేవా కార్యక్రమాన్ని చేయించడం జరిగింది. అదేవిధంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కూడా స్వచ్ఛతనం,పచ్చదనం అనే కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి తహసిల్దార్ వరలక్ష్మి, మండల ఎంపీడీవో శ్రీనివాసులు, డాక్టర్ ప్రియాంక,కాలేజీ ఉపాధ్యాయులు, లక్ష్మీనారాయణ, అంగన్వాడి టీచర్లు సువర్ణ,కమల,సుగుణ బాయ్,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు హాస్పటల్ సిబ్బంది



గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

## స్వచ్ఛదనం పచ్చదనంపై విద్యార్థులతో ర్యాలీ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం నగర మేయర్ దండు నీతూ కిరణ్ నగరంలోని ఆర్. ఆర్ చౌరస్తా నుండి బొడ్డెమ్మ చెరువు వరకు కేంద్ర విద్యాలయం విద్యార్థులతో కలిసి ర్యాలీని నిర్వహించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రజలలో అవగాహన కల్పించాలని చెత్త రహిత నగరానికి ప్రజలందరూ సహకరించాలని తడి పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. నగరంలోని అన్ని డివిజన్లలో కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చుట్టు పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కోరారు. ప్రతి ఒకరు విధిగా మొక్కలు నాటాలని, చెట్ల పెంపకానికి సహకరించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవడానికి పరిసరాలను ఇప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్, డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్,కార్పొరేటర్లు బట్టు రాఘవేందర్,సాయి వర్ధన్, మమత,ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## అంగడి కిష్టాపూర్ లో స్వచ్ఛదనం పచ్చదనం

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి – మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్



అక్షర విజేత గజ్వేల్:(మర్కుక్ ) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడి కిష్టాపూర్ గ్రామంలో చుట్టు ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ మాజి సర్పంచ్ రాములు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమమని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.మన ఇంటిని మనమే శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటి పరిసరాలలో అశుభ్రమైన వస్తువులలో నిలువ ఉన్న నీరు తొలగించి,ఇంటి పరిసరాలలో చెత్తా,చెదారం లేకుండా తొలగించాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని దోమల బెడద లేకుండా చేయాలని,దోమల ద్వారా డెంగ్యు,మలేరియా వంటి విషపూరితమైన జ్వరాలు రాకుండా ఉండాలంటే మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు గౌడ్,పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకిషన్,ఉపాధ్యాయులు చిన్ని కృష్ణ,సంతోషి మాత,అంగన్వాడీ టీచర్ వసంత , ఆశా కార్యకర్త మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే అమృతం

అక్షరవిజేత బయ్యారం తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం అని ఐసీడీస్ సీడీపీఓ శిరీష అన్నారు.సోమవారం తల్లిపాల వార్షికోత్సవాల్లో భాగంగా బయ్యారం మండలం బాలాజీ పేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ టీచర్ గుగులోత్ సరోజ ఆధ్వర్యంలో బాలింతలకు,గర్భిణీలకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఐసీడీస్ సీడీపీఓ హాజరై మాట్లాడుతూ...మండలంలో ఈనెల7వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.తల్లి పాల ప్రాముఖ్యత,తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు.వైద్య ఆరోగ్య శాఖ తో పాటు స్త్రీ శిశు సంక్షేమ శాఖ,పంచాయతి రాజ్ శాఖల సమన్వయముతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లి పసుపు రంగులోని చిక్కటి పాలు ముర్రుపాలు బిడ్డకు అమఅతం లాంటివి అని వివరించారు.తల్లి పాలు సంపూర్ణ ఆహారం అని అన్నారు.వీటిలో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయనీ,అలాగే వ్యాధి నిరోధక శక్తి కలుగుతుందని చెప్పారు.బిడ్డకు మొదటి6నెలలు తల్లి పాలే సంపూర్ణ ఆహారమన్నారు.6నెలలు దాటిన తరువాత తల్లి పాలతోపాటు అనుబంధ ఆహారం కూడా ఇస్తారని తెలిపారు.తల్లిపాలు శిశువును న్యుమోనియా,అతిసార వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడతాయని తెలిపారు.పిల్లల మేధస్సు ను మెరుగుపరచడంలో తల్లి పాలు సహాయపడతాయన్నారు.ముఖ్యగా గర్భిణి స్త్రీ లకు,బాలింతలకు,కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి లోను తల్లి పాల వారోత్సవాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సర్దార్ బి పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ ఏఎన్ఎం ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ ) గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి అన్నారు. ప్రభుత్వం గ్రామాలు, పట్టణాలలో పచ్చదనం పరిశుభ్రత పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మొదటి రోజు మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి పచ్చదనం పరిశుభ్రత పై నినాదాలు చేస్తూ గ్రామం మొత్తం తిరిగి పల్లె ప్రకృతి వనంలో విద్యార్థులను, గ్రామ ప్రజలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పచ్చదనం–పరిశుభ్రత ప్రజల అందరి బాధ్యత అని, స్వచ్ఛదనం–పచ్చదనం అనే కార్యక్రమం ద్వారా పరిశుభ్రత మరియు పచ్చదనం వలన కలిగే లాభాలను ప్రజలకు తెలియచెప్పి ప్రజల తో భాగస్వామ్యం అయ్యి జిల్లాలోని గ్రామాలు పట్టణాలలో పారిశుధ్య కార్యక్రమాలు మరియు మొక్కలు నాటి వాటిని సంరక్షించే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజల అందరిది అని అన్నారు.చెత్తను ఏరివేయడానికి గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్స్ తో పాటు ట్రాక్టర్లు అందుబాటులో ఉన్నాయని గ్రామస్తులకు మరోమారు గుర్తు చేశారు. ఇంటింటికి తిరిగి తడి పొడి చెత్తను సేకరించి సెగ్రిగేషన్ షెడ్లలో వేరుచేసి వర్మి కంపోస్టు ను తయారుచేసి రైతులకు అందించడం జరుగుతుందని అన్నారు. తద్వారా వ్యాధులు కూడా ప్రభలే అవకాశాన్ని నిరోధించగలుగుతాము అన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని అన్నారు. మిషన్ భగీరథ పైపుల ద్వారా శుద్ధమైన త్రాగునీటినీ సరఫరా చేస్తున్నామని ప్రజలు వాటిని తాగే విషయంలో సంకోచించవద్దని అన్నారు. వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి, క్లోరినేషన్ చేస్తూ అధికారులు నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో అన్నారు. త్రాగునీటి కలుషితం వలన డయేరియా లాంటి వ్యాధులు వస్తాయి కాబట్టి ప్రజలు బయటకు వెళ్ళినప్పుడు కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని అన్నారు. గ్రామాలలో వీధుల వెంట నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు సంభవిస్తాయి, కాబట్టి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, ఫ్రైడే నాడు డ్రైడే నిర్వహించి నిలువ నీటిని పారబోయాలని గ్రామస్తులతో అన్నారు. పల్లె ప్రకృతి వనంలో 5 నిమిషాలు తిరిగితే పచ్చటి అడివిలో తిరిగిన ఫీలింగ్ వచ్చిందని చెట్ల వలన పల్లె ప్రకృతి వనం చుట్టూ ఎంతో చల్లగా ఉందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. గ్రామం నర్సరీలో కావలసినన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయని పాఠశాలలు ఇతర ప్రభుత్వ సంస్థలలో, రోడ్లకు ఇరువైపులా మరియు కమ్యూనిటీ ప్రాంగణాలలో మరియు ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలను నాటాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు ఏదేని పుట్టినరోజు వేడుకలు లేదా ఇతర కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షిస్తే మీరు పాఠశాల నుండి బయటకు వెళ్ళేటప్పుడు పెరిగి పెద్దవి అవుతాయని వాటి వల్ల తరువాతి విద్యార్థులకు ప్రయోజనం ఉంటుందని అన్నారు. స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమం పైన పాఠశాలలో నిర్వహించే ఉపన్యాస, పోటీల్లో అందరూ పాల్గొనాలి అని అన్నారు. అదేవిధంగా క్రీడా స్ఫూర్తితో పచ్చదనం స్వచ్ఛతనం కార్యక్రమంలో కూడా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని, ఈ స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అఫ్జల్, ఏపిఎమ్ బ్రహ్మచారి, పంచాయతీ సెక్రెటరీ నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతి సైదా, నాయకులు క్రాంతి కుమార్, లక్ష్మణ్,మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

అక్షర విజేత గజ్వేల్ : పట్టణంలోని పాఠశాలల, ప్రభుత్వ కార్యాలయల ఆవరణలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అధికారులు,సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించిన అనంతరం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మున్సిపల్ కమిషనర్ నరసయ్యలు మాట్లాడుతూ మనం నివసించే చుట్టు పక్క ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా నీటి నిలువలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని అన్ని వార్డులలో స్వచ్ఛతనం – పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహిం చామని, 5 నుండి 9 వరకు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తామని,పచ్చదనం కార్యక్రమంలో నాటిన మొక్కలను రక్షించుకునే బాధ్యత ప్రతిపౌరుడి పై ఉందని అన్నారు.స్వచ్ఛతనం – పచ్చదనం కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తుచేశారు.



అక్షర విజేత

# మాగి గ్రామంలో నీటి ఎద్దడి తీర్చిన ఎమ్మెల్యే



హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గం కామారెడ్డి జిల్లానిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో నీటి ఎద్దడి నెలకొనడంతో మాగి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకోటి మనోజ్ కుమార్,గుర్రపు శ్రీనివాస్,గుర్రపు వెంకటేశం విన్నపం మేరకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు రెండు బోర్లు మోటార్లు మంజూరు చేశారు. దీంతో సోమవారం గ్రామంలోని పాత ఎస్సీ కాలనీ,నాగుల దేవతల వద్ద భూమి పూజ చేసి బోరు మోటారు ప్రారంభించారు. నీటి ఎద్దడి నుండి గ్రామస్తులను ఆదుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు కు మాగి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాగి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చౌకోటి జగన్,నారాయణ,కమ్మరికత్త సాయిలు, కుర్మ సాయిలు,లింగమయ్య,రాజం రాజు,మామిళ్ళ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



అక్షర విజేత మల్యాల కొండగట్టురాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం, స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మొదటి రోజుగ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు ప్రతి ఇల్లు,గ్రామం,స్వచ్ఛంగా పచ్చగా ఉండాలనిఆగస్టు 5 నుంచి 9 వరకు చేపట్టాల్సిన కార్యక్రమాల స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం క్రిందపారిశుద్ధ్య నిర్వహణ పచ్చధనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు.గ్రామ స్థాయి అధికారులు అంగన్ వాడి టీచర్స్ ఏఎన్ఎం లు వివోఎ లు ఆశ వర్కర్స్ మరియు ఏపీవో శ్రీనివాస్ ఇసీ మనోజ్ పంచాయితీ కార్యదర్శి సంగెం శ్రీకాంత్ వై.బాబు,రమేష్ జూనియర్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ ని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన దామోదర్ ను బి ఆర్ ఎస్ పార్టీ బీసీసీఎల్ అధ్యక్షుడు మ్యకల కనకయ్య ముదిరాజ్ మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి,మహేష్,సంతోష్ రెడ్డి, అజయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నర్సంపేట మెడికల్ కాలేజ్ ఘనత

# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దే..

అక్షర విజేత నర్సంపేట/నర్సంపేట గ్రామీణ ప్రాంతానికి కలలో కూడ ఊహించని విధంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ సహకారం బిలిమాజీ శాసనసభ్యులు నర్సంపేట అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి కృషితో మెడికల్ కళాశాల ఉత్తర్వులు రావడం, తమ హయాంలో నిర్మాణం పూర్తవడం కళాశాల తరగతులకు అనుమతుల ఉత్తర్వులు రావడంతో బి ఆర్ ఎస్ వి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి,టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ , మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య మాట్లాడుతూ :-- నర్సంపేట నియోజకవర్గంకు మెడికల్ కళాశాల రావడంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషి మరువలేనిదని అన్నారు.- ఈ మారుమూల ప్రాంతానికి మెడికల్ కళాశాల తీసుకవచ్చి ఈ నర్సంపేట ప్రాంతాన్ని దేశానికి పరిచయం చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి కృషి వెలకట్టలేనిదని ఈ సందర్భంగా అన్నారు.- నర్సంపేట ప్రాంతానికి మెడికల్ కాలేజ్ రావడంతో ఈ ప్రాంత యువతకు నిరుద్యోగ సమస్య తీరి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు.- నర్సంపేట నియోజకవర్గానికి అభివృద్ధి ని పరిచయం చేసి విద్య హబ్,వైద్య హబ్ గా మార్చిన పెద్ది సుదర్శన్ రెడ్డి కి ఖానాపురం మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.- పేటను అభివృద్ధి కోటా గా మారుస్తుంటే ఇప్పటి ప్రభుత్వం,నాయకులు అభివృద్ధి నిరోదకులుగా తయారయ్యారని మండిపడ్డారు.- నర్సంపేట ప్రాంతంలో పెద్ది సుదర్శన్ రెడ్డి అభివృద్ధి ని పరిచయం చేస్తే,ప్రస్తుత కాంగ్రెస్ నేతలు అవినీతిని పరిచయం చేస్తున్నారని




మండిపడ్డారు.- నర్సంపేట నియోజకవర్గ శాశ్వత అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులతో అనుమతుల ఉత్తర్వులు తీసుకవస్తే,ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నేతలు అభివృద్ధిని ఆస్వాదించదలేని దౌర్భాగ్యుల పాలనలో మనం ఉండటం మన ప్రాంత ప్రజల దురదృష్టం.- నియోజకవర్గ అభివృద్ధి లో,మెడికల్ కళాశాల ఉద్యోగాల్లో పక్షపాతం చూపి నిర్లక్ష్యం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి డివిజన్ నాయకులు సదరం వినయ్,బిఆర్ఎస్వి నర్సంపేట పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్, ఖానపురం మండలం మైనార్టీ ప్రెసిడెంట్ ఎండి హజార్, బీసీ సెల్ అధ్యక్షులు కోరె సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు యాకుబ్ పాషా,యాదగిరి, రమేష్, ఖానాపురం మండలం సోషల్ మీడియా ఇంచార్జ్ దాసరి రమేష్, పార్టీ నాయకులు కాస ప్రవీణ్, మౌలానా, వేల్పుల లింగయ్య, పోతరాజు కట్టయ్య, గుగ్గులోత్ అశోక్, బుస అశోక్, పతాపురం రాజకుమార్, కొర్రె రాము, పసునూరి వెంకన్న, కోయగూరి కుమార్, యూత్ నాయకులు గంగాపురం రాజు, గూడ సందీప్, గంగాపురం రమేష్, జలగం బాబు,శ్రీకాంత్, నర్సంపేట పట్టణ బిఆర్ఎస్వి నాయకులు నల్ల రవీందర్, ఎండి బోలె పాషా తదితరులు పాల్గొన్నారు..

# మోర్తాడ్ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం, పచ్చదనం

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైనమోర్తాడ్ గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల అనుసరించి స్వచ్ఛతనం, పచ్చదనం కార్యక్రమంలో మొదటిరోజు కార్యాచరణలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి, గ్రామపంచాయతీ ఆవరణలో సమావేశం నిర్వహించిన, పిదప ప్రతిజ్ఞ చేయనైనది. తదుపరి రోజు వారి కార్యచరణలో భాగంగా మొదటిరోజు చేపట్టవలసిన కార్యక్రమాలలో భాగంగా సుంకేట బైపాస్ రోడ్డుపై మొక్కలు నాటడం, కామన్ హెల్త్ సెంటర్ నందు శ్రమదానం చేసి పిచ్చి మొక్కలు తొలగించడం, తక్కురి వాడ ప్రాంతంలో ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం మరియు ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే మధ్యాహ్న సమయంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు శుభ్రం చేయడం, పాఠశాలల్లో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాని హాజరైన మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల స్వచ్ఛంద సహాయ సహకారాలు ప్రభుత్వ అధికారులకు అందించడం వల్ల ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం చేసుకోగలుగుతామని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, పచ్చదనంతో నింపుకొని మన మండలాన్ని స్వచ్ఛతనం పచ్చదనంతో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ గ్రామ ప్రత్యేక అధికారి బి. తిరుమల, మండల పంచాయతీ అధికారి ఎం.శ్రీధర్, ఇతర మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది అన్ని శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# బాల్కొండ నియోజకవర్గంలో స్వచ్ఛ ధనం, పచ్చదనం

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో, ఆయా గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర సీ.ఎం. రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు గ్రామాలలో విద్యార్థిని విద్యార్థులతో వీధి వీధిలో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛతనం పచ్చదనంపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా అన్ని మండల కేంద్రాల్లో, అన్ని గ్రామాల్లో అన్ని శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు ,యువకులు, వివిధ పార్టీల నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటడం, చెత్తాచెదారాన్ని తొలగించడం లాంటి పనులను నిర్వహించారు. అంతేకాకుండా ఇట్టి పథకాన్ని ప్రతి ఇంటి ముందు ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు ఆ మొక్కలు నాటి సంరక్షించి పెద్దవిగా చేయాలని, తమ ఇంటి ముందు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అధికారులు ఆయాగ్రామముల ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ఇట్టి పథకాన్ని అన్ని శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు యువకులు పాల్గొని విజయవంతం చేయాలని, అంతే కాకుండా ఇంటి పథకాన్ని విజయవంతం చేస్తామని గ్ గ్రామాల ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఉపాధి హామీ కూలీలు, వివిధ పార్టీల నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు, స్వయం సహాయక గ్రూపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.






అక్షర విజేత

# కొండగట్టులో ప్రారంభమైన శ్రావణ సప్తాహ ఉత్సవాలు

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం



లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రావణ మాస శ్రావణ సప్తాహ ఉత్సవములు ప్రారంభమయ్యాయిమొదటిరోజు సోమవారం ఉదయం మండపంలో స్వామివారికి విశ్వక్సేనారాధన,వాసుదేవ పుణ్యవచనం,రక్షాబంధనం,ఋత్విక్ వరణం,దీక్ష స్వీకరణ ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకం తులసీదల అర్చన వెంకటశ్వర స్వామి మరియు అమ్మవారికి అభిషేకం అర్చన,వేద పండితులు అర్చకులు భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా ప్రారంభించారు సాయంత్రం అమ్మవారికి సహస్ర కుమార్చన వెంకటేశ్వర స్వామి తిరావీధి సేవ శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.ఉత్సవాలు ఆగస్టు 5వ తేదీ నుండి 11వ తేదీ వారం రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ అంజయ్య ప్రధాన అర్చకులు జితేందర్,ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి, వేద పండితులు ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# ఐడీసీఎంఎస్ చైర్మన్ గా తారాచంద్ నాయక్



**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ:** ఇందూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా తారాచంద్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఉమ్మడి జిల్లాల చైర్మన్ పదవికై జిల్లా కేంద్రంలోని ఐడీసీఎంఎస్ కార్యాలయంలో గాంధారి పీఏసీఎస్ డైరెక్టర్ సాయన్న, రాంపూర్ సీఎస్ పీఎస్ డైరెక్టర్ తారాచంద్ నాయక్ లు నామినేషన్లు వేశారు. వీరిద్దరు కాంగ్రెస్ పార్టీకి చెందినవారే కావడంతో చివరి క్షణంలో గాంధారి పీఏసీఎస్ డైరెక్టర్ సాయన్న తన నామినేషన్ ను ఉపసంహరించుకోవడంతో తారాచంద్ నాయక్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రాంమోహన్ ప్రకటించారు. సొసైటిలో పది మంది డైరెక్టర్లు ఉండగా ప్రస్తుతం ఏడుగురు డైరెక్టర్లు మాత్రమే ఉండడం గమనార్హం. గతంలో ఉన్న చైర్మన్ సాంబారి మోహన్ రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యం అయింది. ఈ సందర్భంగా చైర్మన్ తారాచంద్ నాయక్ మాట్లాడుతూ తనను చైర్మన్ గా ఎన్నుకునేందుకు సహకరించిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కు, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చాక ఒక గిరిజనుడికి మొదటి సారిగా పదవి వరించిందని, వారినమ్మకాన్ని వమ్ము చేయనని, సొసైటీని బలోపేతం చేస్తానన్నారు. డైరెక్టర్లతోపాటు ఉద్యోగులకు తాను ఎల్లవేళల అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి, ప్రస్తుత ఇంచార్జి చైర్మన్ ఇంద్రసేన్ రెడ్డి, డైరెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

**అక్షర విజేత నర్సంపేట నర్సంపేట** పట్టణంలోని సాయిబాబా దేవాలయం వద్ద కార్యక్రమం ప్రారంభం చేయడానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వచ్చి మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి స్వచ్ఛదనం- పచ్చదనం గురించి వివరించి చెప్పడం జరిగింది అనంతరం. నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డులో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించిన శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూత్వరలోనే మంత్రివర్యుల చేతుల మీదుగా మెడికల్ కళాశాలను ప్రారంభిస్తామన్నారు. ఈ విద్య సంవత్సరం వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి క్లాసులు ప్రారంభిస్తామని అన్నారు అదేవిధంగా వైద్య బృందంతో కలిసి కాలేజీ మొత్తం తిరుగుతూ అన్ని భవనాలను మరియు వైద్య పరికరాలను పరిశీలించారు త్వరలోనే వైద్య కళాశాలను (ఆసుపత్రి )ప్రారంభించి ప్రజలందరికీ అందుబాటులోకి తెస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఓ బి సి జిల్లా చైర్పర్సన్ ఓర్సు తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ గకౌన్సిలర్ ఓర్సు అంజలి అశోక్ బత్తిన రాజేందర్ పెండెం రామానంద్ లక్ష్మీ ఎలగంటి విజయ్ మరియు ములకల సాంబయ్య వినోద మరియు వైద్య సిబ్బంది మరియు ప్రజా ప్రతినిధులు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నాయకులు కార్యకర్తలు మరియు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఆగస్టు 8 నుండి 18 వరకు జరిగే

# తీజ్ ఉత్సవాలను విజయవంతం చేయండి

-ఖమ్మం జిల్లా తీజ్ ఉత్సవ కమిటీ పిలుపు.

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :-** నగంలో తీజ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో గోర్ బంజారా నాయకులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో ని గోర్ బంజారా నాయకులు మరియు ప్రజలు అందరు కలిసి ఘనంగా తీజ్ ఉత్సవాలను జరుపుకోవాలని ముక్తకంఠం తో నినదించిన్నారు . అలాగే తీజ్ ఉత్సవాలా పవిత్ర ప్రత్యేకతను తెలియజేశారు . అలాగే ఈ నెల 9న ఖమ్మం లో జరిగే ప్రపంచం ఆదివాసి గిరిజన దినోత్సవానికి



అందరు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు . ఖమ్మం జిల్లా తీజ్ మహోత్సవ సంబరాలను బంజారా భవనంలో ఆగస్టు 8 గురువారం నుండి ప్రారంభమవుతాయని మొదటిరోజు ఘవ్ లాయెరో అనగా గోధుమలు తీసుకురావడం , రెండవ రోజు ఘవు గాళ్లేరో అనగా గోధుమలను నాన బెట్టడం , మూడవరోజు తీజ్ బోరాయేరో అనగా నానబెట్టిన గొదుములను బట్టల్లో వేయడం . నాలుగవ రోజు ఆదివారం బోరేడి తీజ్ అనగా నానబెట్టిన శనగలను ముళ్లకు కుచ్చడం . ఐదవ రోజు ఢమోళ్లి తీజ్ అనగా రొట్టెలు బెల్లం నెయ్యి తో చూర్మో తయారు చేయడం . ఆరవ రోజు హింజ్లో హించెరో అనగా మహిళలు అందరూ కలిసి ఉయ్యాల ఊగడం . ఏడవ రోజు ధప్కార్ దేరో అనగా పూర్వికులు స్మరించుకుని నైవేద్యం పెట్టడం . 8వ రోజు గ్వార్-గ్వాన్ని బళ్ళన్ నాచెరో అనగా కపుల్ డాన్స్ , తొమ్మిదవ రోజు సే భళ్ళన్ రమ్మేరో - నాచెరో అనగా అందరుకలిసి ఆటలు , పాటలు-నృత్యాలు . పదవరోజు గణ్ గోర్ తీజ్ అనగా సేవాలాల్ మహరాజ్ - భోగ్ భాండారో , 11వ రోజు ఆకరి రోజు ఆదివారం తీజ్ వెరాయేరో అనగా కడావో తీజ్ , తీజ్ నిమజ్జనం చేయడం వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు . ఈ సమావేశంలో జిల్లాలోని గోర్ బంజారా ముఖ్య నేతలందరు పాల్గొని ఒక కమిటీగా ఏర్పడ్డారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ , కార్యదర్శి భూక్యా బిక్షపతి రాథోడ్ , వర్కింగ్ అధ్యక్షులు బి.సోమ్లా నాయక్ , గౌరవ అధ్యక్షులు హెచ్ బి నాయక్ , గౌరవసలహాదారులు బానోత్ బస్కి నాయక్ , రవిచంద్ర చౌహన్ , మరియు కమిటీ సభ్యులుగా భూక్య వీరభద్రం , దారావత్ రామ్మూర్తి నాయక్ , గబ్రూ నాయక్ , బానోత్ కిషన్ నాయక్ , దారావత్ రాములు , బానోత్ శ్రీకాంత్ నాయక్ , బి.లచ్చునాయక్ , దారావత్ రాందాస్ నాయక్ , భూక్యా దేవా నాయక్ , బోడ సాయి నాయక్ , అంగోత్ లక్ష్మణ్ నాయక్ , బి.కేశ్య నాయక్ , ఎన్ శంకర్ నాయక్ , దారావత్ భీమా నాయక్ , బానోత్ రవి రాథోడ్ , బానోత్ శ్రీధర్ , బి.శ్రీకాంత్ , బి.చంద్రం , బి.తారా బాయ్ , బి. రాజ్యలక్ష్మి , జి.రాజకుమార్ , బానోత్ మల్సూర్ తదితరులు పాల్గొన్నారు . ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ జిల్లా కమిటీగా వీరు తీజ్ మహోత్సవ కార్యక్రమంను జిల్లా బంజారా ప్రజలందరూ కలిసి విజయవంతం చేయాలనీ కోరారు .

## మహిళను దారుణంగా కొట్టి హింసిచ్చిన

# ఇన్స్పెక్టర్‌ను సస్పెండ్ చేయాలి

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మాజీ కమిషనర్ చిలకమర్రి నరసింహ

**అక్షర విజేత షాద్నగర్**షాద్నగర్ దళిత మహిళను దారుణంగా కొట్టిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలి అని చిలకమర్రి నరసింహ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డిమాండ్ చేశారు రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలోని జానంపేట కాలనీకి సంబంధించిన దళిత మహిళ సుజాతను ఆమె భర్త భీమయ్య లు పుట్ట గుడ్డి కోసం తమ పిల్లలను బతికించుకోవడం కోసం కూలీనాలీ చేసి బతుకుతా ఉంటారు అలాంటి వారిపై ప్రైవేటు వైద్యుడు నాగేందర్ తమ ఇంట్లో ఇరవై తులాల బంగారం రెండు లక్షల రూపాయలు దొంగతనం జరిగిందని వారిపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు వచ్చి విచారణ చేస్తే ఇంటి తాళం వేసింది వేసినట్టుగానే ఉంది అలుమారి తాళం వేసింది వేసినట్టుగానే ఉంది అయినప్పటికీ పోలీసులు కనీస మానవత్వం చూపకుండా దళిత మహిళా సుజాతను ఆమె భర్త భీమయ్యలను తీవ్రంగా కొట్టి అతి దారుణంగా హింసించడం జరిగింది. దీనిని సభ్య సమాజం ఖండించాల్సినటువంటి అవసరం ఉంది ప్రైవేట్ వైద్యుడు (చట్ట వ్యతిరేక) ఇంటి తాళం చేతులు తన దగ్గర తన భార్య దగ్గర తప్ప వేరే దగ్గర తాళం చెట్లు ఉండవని తెలిసి కూడా కావల్చుకొని వారిపై కేసు పెట్టడం జరిగింది దళిత మల్లె సుజాత పై దాస్టికల్ ప్రదర్శించిన సిఐ రాంరెడ్డిని ఆ టీంలో ఉన్నటువంటి పోలీస్ సిబ్బందిని వెంటనే విధుల నుంచి బహిష్కరించి శాశ్వతంగా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం. పోలీసులు అలసత్వం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగం చేయడానికి కూడా వెనకాడమని చిలకమర్రి నరసింహ డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆల్ ఇండియా బహుజన్ సత్తా అధ్యక్షులు పూలే అంబేద్కర్ మిషన్ నేషనల్ కోఆర్డినేటర్ 9848471446



# ఫ్రెండ్లీ పోలీస్ కాదు.ఇది లాఠీ పోలీస్

**మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**షాద్ నగర్ దళిత మహిళను పరామర్శించిన బీఆర్ఎస్ బృందం**

**మహిళ అని చూడకుండా అవమానకరంగా కొట్టారు**



అక్షర విజేత షాద్నగర్ సభ్య సమాజం తలదించుకోవాలి,పోలీసులకు ఇంత పొగరు ఎలా వచ్చింది.బాధితురాలని ఎమ్మెల్సీ, నవీన్ రెడ్డి, సురభి వాణీ దేవి , మాజీ ఎంపీ మంద జగన్నాథం, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,తో కలిసి పరామర్శించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్టు తమ ప్రభుత్వంలో ఫ్రెండ్లీ పోలీసులు ఉండరని.. లాఠీ పోలీసులు మాత్రమే ఉంటారని చెప్పారని అది షాద్ నగర్ పోలీస్ నిజం చేశారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో హరిజన వాడకు చెందిన సునీతను పోలీసులు దొంగతనం కేసులో చిత్రహింసలకు గురి చేశారన్న ఆరోపణలపై ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో స్థానిక ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సారథ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ సురభి వాణి దేవి , ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ జగన్నాథం తదితర స్థానిక బీఆర్ఎస్ నాయకుల బృందం తో కలిసి మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు. పి. సబితా ఇంద్రారెడ్డి, బాధితురాలు సునీతను ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తరఫున తక్షణ సాయం కింద ఒక లక్ష రూపాయలు బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డ్యూటీ డాక్టర్ తో సునీత ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డితో పాటు మరో ఐదు మంది కానిస్టేబుల్స్ ప్రవర్తించిన తీరును బాధితురాలు సునీత వారికి వివరించింది. చాలా అవమానీయంగా కొట్టారు.. సబితా ఇంద్రారెడ్డి,దళిత మహిళ సునీతను పోలీసులు చాలా అవమానియంగా కొట్టారని స్థానిక మీడియా ముందు సబితా ఇంద్రారెడ్డి వాపోయారు. ఒక ఆడపిల్లకు మగ పోలీసులు ఇలా చిత్రహింసలకు గురి చేయడం సబబు కాదని ఇది సభ్య సమాజం తలదించుకునే చర్య అని ఆమె ఖండించారు. పోలీసులు సిఐ రాంరెడ్డిని కంటితుడుపు చర్యగా అటాచ్ చేశారని మిగతా ఐదు మంది కానిస్టేబుళ్లపై ఎందుకు చర్య తీసుకోలేదని ఆమె ప్రశ్నించారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు మరియమ్మ అనే మహిళను చిత్రహింసలకు గురి చేస్తే సదరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ తో పాటు ఇతర సిబ్బందిని ఉద్యోగాల నుండి తొలగించడం జరిగిందని గుర్తు చేశారు. సంఘటన జరిగినప్పటి నుండి ఇప్పటివరకు సునీతకు ఎందుకు మంచి వైద్యం ఇప్పించలేదని పోలీసులను, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అత్యాచారాలు అఘాయిత్యాలు మానభంగాలు ఎక్కువైపోయాయని అన్నారు. ఈ సంఘటనపై స్థానిక ఏసీపీకి నివేదిక అందించడానికి ఇంకా ఎంత సమయం పడుతుందని ఆమె మీడియాతో ప్రశ్నించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ చేజారిపోయిందని ఆమె వాపోయారు. సునీత కుటుంబాన్ని ఆదుకొని ఆమెపై దాడి చేసిన పోలీసులను వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్ మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఈట గణేష్, వెంకట్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ ను పరిశీలించిన డిపో మేనేజర్ దినేష్ కుమార్.

అక్షర విజేత బోనకల్ : మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ కు కొన్ని రోజులుగా బస్సులు రాకుండా నిరుపయోగంగా ఉండటంతో సోమవారం ఖమ్మం డిపో మేనేజర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన దినేష్ కుమార్ ,ట్రాఫిక్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు తో కలిసి బోనకల్ బస్ స్టాండ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా బస్టాండ్ అభివృద్ధి కమిటీ సభ్యులు రావుట్ల సత్యనారాయణ, పల్లబోతుల గోపి, షేక్ వజీర్,బీరువాల కృష్ణ, ప్రజా జ్యోతి విలేకరి దేగల వేలాద్రి పులఖండం శ్రీను, స్థానికులతో కలిసి డిఎంకు బస్టాండ్ కు బస్సులు రాకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొనే సమస్యలను వివరించారు. స్థానికంగా నివసిస్తున్న సుమారు రెండు వేల జనాభాతో పాటు, ఇటువైపు ఉన్న గ్రామాల ప్రజలు ఖమ్మం వెళ్ళుటకు రైల్వే ట్రాక్ దాటి వెళ్లవలసి వస్తుందని మరియు జగ్గయ్యపేట, వైరా, మధిర, లాంటి ప్రాంతాలకు వెళ్ళుటకు పలు ఇబ్బందులు పడుతున్నామని, బస్టాండ్కు తిరిగి బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన డిఎం ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి త్వరలోనే బస్సులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.



# విశాఖలో అదృశ్యమైన యువకుడు అరకులో శవంగా కనిపించాడు

అక్షర విజేత అరకులోయ డుంబ్రిగూడ విశాఖలో మిస్సయిన యువకుడు చంద్ర కాంత్ డుంబ్రిగూడ మండలం అరకు బొందుగుడ గ్రామ చెరువులో తేలియాడుతూ శవంగా కనిపించాడు.విశాఖ కంచరపాలానికి చెందిన చంద్రకాంత్ గత కొద్ది రోజుల క్రితం విశాఖలో అదృశ్యమయ్యాడు. తన కొడుకు ఆచూకీ ఎంతకీ లభించకపోవడంతో తండ్రి కోటేశ్వరరావు విశాఖ, అరకులోయ, డంబ్రిగుగు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు అరకులోయ సర్కిల్ పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు.ఈ నేపథ్యంలోనే అరకు బొందుగుడ గ్రామ చెరువులో యువకుడి శవం తేలియాడుతూ కనిపిస్తున్నట్లు అరుపు సర్కిల్ పోలీసులకు సమాచారం అందింది.దీంతో అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ రుద్ర శేఖర్ తన బృందంతో బొందుగుడ గ్రామ చెరువు వద్దకు చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ మృతదేహం కంచరపాలెం గ్రామానికి చెందిన యువకుడు చంద్రకాంత్ గా



యువకుడు చంద్రకాంత్ గా గుర్తించారు. యువకుడు తండ్రి కోటేశ్వరరావు కూడా మృతదేహం తమ కుమారుడు దేనిని స్పష్టం చేశారు. కాగా చంద్రకాంత్ మృతి చెందడానికి గల కారణాలపై పోలీసులు సమగ్ర విచారణ చేపడుతున్నారు. ప్రాథమిక దర్యాప్తు అనంతరం చంద్రకాంత్ మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.యువకిడి మృతి పై కేసు నమోదు చేశామని దర్యాప్తు వేగవంతం చేస్తామని సీఐ సిహెచ్ రుద్రశేఖర్ తెలిపారు.

# స్నేహ సొసైటీలో డీసీఈబి సెక్రటరీ సీతయ్య జన్మదిన వేడుకలు

అక్షర విజేత, నిజామాబాద్ సిటి, : నగరంలోని స్నేహ సొసైటీ రూరల్ రీ కన్స్ట్రక్షన్ లో నిజామాబాద్ డీసీఈబీ సెక్రటరీ సీతయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్నేహ సొసైటీలోని విద్యార్థులకు భారత రాజ్యాంగ ప్రవేశ పుస్తకాలు, స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సాయికుమార్, హెచ్ఎం యూనియన్ ప్రెసిడెంట్ మోహన్, హెచ్ఎం యూనియన్ నాయకుడు సురేష్, ఉపాధ్యాయులు బాలరాజు,రమేష్, కృష్ణ గౌడ్, పోచన్న, నర్సింగ్ రావు, రిటైర్డ్ బ్యాంక్ సాయిలు, మోడల్ స్కూల్ సాయిలు, ప్రిన్సిపాల్ సిద్దయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చిత్రపటం అందజేత



అక్షర విజేత గజ్వేల్: (మర్కుక్ )సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మండల ఎమ్మార్వో ఆరిఫా, గ్రామపంచాయతీ సెక్రటరీ సిద్దేశ్వర్ కు మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యకం యాదగిరి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బబ్బూరి అనిల్ కుమార్ గౌడ్, ఎర్రబాగు అరవింద్, కొండ గణేష్, చెమ్మని రాజు, బబ్బూరి అనిల్ కుమార్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు , అంగన్వాడీ టీచర్లు, సి ఏ లు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేరళ వరద బాధితుల ను ఆదుకోండి

**ఐటీయూసీ జిల్లా కార్యదర్శి బీ.దత్తు నాయక్**




అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గం లో కేరళ వరద బాధితులకు సిపిఐ, ఏఐటియుసి రాష్ట్ర సమితి పిలుపు మేరకు విరాళాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి . దత్తు నాయక్ ,సీపీఐ మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య మాట్లాడుతూ కేరళలో గతం లో ఎన్నడూ లేని విధంగా ప్రకృతి బీభత్సం సృష్టించిందని వందలాదిమంది మృతి చెందారని వేలాదిమంది నిరాశ్రయులయ్యారు అన్నారు ఇలాంటి విపత్కర పరిస్థితిలో ప్రతి ఒక్కరు స్పందించి మానవత దృక్పథంతో ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు కేంద్ర ప్రభుత్వం కూడా కేరళలో జరిగిన ప్రకృతి విలయతాండవాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి ప్రజలను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో . పార్టీ మండల నాయకులు దార బ్రహ్మచారి, రాములు, చంద్రయ్య, దేవేందర్ గౌడ్ రాజు తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ కార్మికులకు రెయిన్ కోట్ల పంపిణీ

అక్షర విజేత,చొప్పదండి: చొప్పదండి పురపాలక సంఘం పట్టణ చైర్ పర్సన్ గుర్రం నీరజభూమారెడ్డి చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ నా గరాజు ఆధ్వర్యంలో కీ.శ్రీ గుర్రం చిన్న ఎల్లా రెడ్డి ట్రస్ట్ జ్ఞాపకార్థం వారి మనవలు మనవరాళ్ళు శైలేందర్ రెడ్డి, ఆశిదర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, మదన్మోహన్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, సుజిత్ రెడ్డి, చంద్రకళ, శశికళ, సృజన లు పారిశుధ్య కార్మికులకు 50 రేయిన్ కోట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ ఇప్పన పెల్లి విజయలక్ష్మి , కౌన్సిల్లర్లు కొట్టే అశోక్ మున్సిపల్ మేనేజర్. ప్రశాంత్ , నాయకులు ఇప్పనపెల్లి సాంబయ్య , నలుమాచు రామకృష్ణ , పెరుమాండ్ల గంగ య్య కొత్తూరి నరేశ్ , దండి కృష్ణ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పె క్టర్ అంజయ్య మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## 14న అయ్యన్న,అనిత లను సత్కరించేదుకు అభినందన సభ





**అక్షర విజేత కోటనందూరు.** శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఈనెల 14న తుని పట్టణానికి రానున్నారు. పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు గారికి సమకాలీకులయిన స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడిని తుని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తరఫున సత్కరించాలని ఎమ్మెల్యే యనమల దివ్య సంకల్పించారు. ఈనేపథ్యంలో శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు, హోం మంత్రి వంగలపూడి అనితలను సత్కరించేందు ఈనెల 14న అభినందన సభ ఏర్పాటు చేసారు. స్థానిక సాయి ఫంక్షన్ హాలు లో ఎమ్మెల్యే యనమల దివ్య అధ్యక్షతన జరిగే అభినందన సభలో స్పీకర్, హోం మంత్రులను తెలుగు దేశం పార్టీ సత్కరించనున్నారు

## ఎన్ ఏ ఎస్ 2024 పై జీవశాస్త్ర అవగాహన చేసిన ఉపాధ్యాయులు



**అక్షర విజేత జుక్కల్** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిజాంసాగర్ లో నేషనల్ అచీవ్మెంట్ సర్వే పై ఒకరోజు నాలుగు మండలంలోని జీవశాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం జరిగింది . నిజాంసాగర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రామచంద్ర సార్ మాట్లాడుతూ నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష మూడో తరగతి, ఆరో తరగతి, 9వ తరగతి విద్యార్థులకు నవంబర్ లో నిర్వహించడం జరుగుతుంది. ఈ పరీక్షకు విద్యార్థులను ఏ రకంగా సంసిద్ధులు చేయాలో ఈరోజు నాలుగు మండల జీవశాస్త్ర ఉపాధ్యాయులకు, మండల రిసోర్స్ పర్సన్స్ ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి అమర్ సింగ్ మాట్లాడుతూ క్రితంసారి కంటే నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షలో మెరుగైన ఫలితాలను సాధించాలని ఉపాధ్యాయులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవశాస్త్రం సెక్రటరీ కె రాములు రిసోర్స్ పర్సన్స్ విట్టల్, హనుమ గౌడ్ మరియు జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నూతనంగా జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పదోన్నతులు పొందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులకు పాఠశాల తరఫున సన్మానం చేయడం జరిగింది.

## పచ్చదనం స్వచ్ఛధనం కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది

**అక్షర విజేత అయిజ** గ్రామపంచాయతీ ఏ క్లాస్ పూర్ లో పచ్చదనం స్వచ్ఛధనం కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ గ్రామ పెద్దలు పంచాయతీ సిబ్బంది గ్రామంలో వివిధ వీధుల్లో తిరుగుతూ జనాలకు చెబుతూ ముందుకు వెళ్లడం జరిగింది



# నగరంలో రోడ్లపైనే పశువుల తిష్ట

పట్టించుకోని మున్సిపల్ అధికారులు

వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

పలు ప్రాంతాల్లో యాక్సిడెంట్లకు గురవుతున్న వాహన చోదకులు

రోడ్లపైనే వదులుతున్నపశువుల యజమానులు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలో రోడ్లపై ఎక్కడా చూసిన పశువులు(ఎద్దులు) తిష్ట వేస్తున్నాయి. నగర ప్రజలు ఇప్పటికే తీవ్ర ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా రోడ్ల మధ్యలో పశువులు కూర్చోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నగరంలోని ప్రధాన ప్రాంతాలైన బస్టాండ్ బ్రిడ్జి, కంఠేశ్వర్, ఆర్ వోబి బ్రిడ్జి, పోలీసు కమిషనర్ కార్యాలయం ఎదుట, వినాయక్ నగర్, హైదరాబాద్ రోడ్డు, గాంధీచౌక్, ఆటోనగర్, మాలపల్లి, బడా బజార్, వర్ని చౌరస్తా, ఆర్ ఆర్ చౌరస్తా ప్రాంతంలో నిత్యం పశువులు రోడ్లపైనే ఉంటున్నాయి. రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ వాహనదారులపై దాడులకు పాల్పడుతున్నాయి. ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగించడంతోపాటు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వేగంగా వెళ్లే వారు గమనించకపోతే రోడ్డు ప్రమాదాల బారిన పడే ప్రమాదం పొంచి ఉన్నది. ప్రమాదాలు జరిగితే బాధ్యులు అధికారులా? లేక పశువుల యజమానులా అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. చౌరస్తాలలో సిగ్నల్ పడ్డ తర్వాత వాహనదారులు ఒక్కసారిగా రోడ్డుపై ప్రయాణిస్తుండడంతో పశువులు రోడ్డపై ఉన్న విషయాన్ని గమనించక యాక్సిడెంట్లకు గురవుతున్నారు. దీంతో వాహనదారులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక నెత్తినోరు బాదుకుంటున్నారు. అయితే గతంలో ఈ విషయమై పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండాపోయిందని వాహనదారులు వాపోతున్నారు.



నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రతరం అవుతున్న తరుణంలో పశువులు రోడ్లపై గుమ్మిగూడి ఉండడంతో ట్రాఫిక్ పోలీసులకు తలనొప్పిగా మారింది. ఇటు ట్రాఫిక్ ను కంట్రోల్ చేయాలో లేక పశువులను రోడ్లపై నుంచి వెళ్లగొట్టాలేక ట్రాఫిక్ పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. అయితే వినాయక్ నగర్, హైదరాబాద్ రోడ్డు, బస్టాండ్ బ్రిడ్జిల మధ్యలో పశువులు రోడ్లపై నిలువడంతో ట్రాఫిక్ నిలిచిపోతుంది. రాత్రిపూట వాహనదారులు రోడ్లపై నిలిచి ఉన్న పశువులను గమనించక ప్రయాణిస్తుండడంతో యాక్సిడెంట్ల భారిన పడుతున్నారు. గత రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వాహనం ఢీకొని ఎద్దు మరణించింది.

వందల సంఖ్యలో తిరిగే వాహనాలకు ఆవులు, ఎడ్లు, గేదెలు రోడ్డుపై కూర్చొని ఉండడంతో ప్రయాణికులు తమ వాహనాలకు బ్రేకులు వేయాల్సిన పరిస్థితి వస్తున్నది. ముందు వెళ్తున్న వాహనాల కార ణంగా రోడ్డుపై ఉన్న పశువులు కనిపించక చాలా మంది రోడ్డు ప్రమాదాల బారిన పడి గాయాలపాలైన ఘటనలూ ఉన్నాయి. అయితే కొందరు ఖురేషిలు మూగజీవాలను శాటాపూర్, ఇచ్చోడ, ఇందల్వాయి తదితర ప్రాంతాల్లో తక్కువ ధరలకు కొనుగోలు చేసి నగరంలోవాటిని రోడ్లపై విడిచిపెడుతున్నారు.

# ఖాకీల కర్కశత్వం

చీర విప్పి నిక్కర్ తొడిగి.

లాఠీలతో చితకబాది బుటూకాలుతో తన్ని

మహిళ పై నలుగురు మగ పోలీసుల దాష్టికం

షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో లాకప్ హింస

మైనర్ బాలుని సైతం రబ్బర్ బెల్టులతో చితకబాదిన పోలీసులు

పోలీసుల చిత్రహింసలకు గురై ఆసుపత్రిలో

చికిత్స పొందుతున్న వైనం

ఐదుగురు పోలీసులపై ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి.

సర్వీస్ నుండి తొలగించాలంటూ ప్రతిపక్ష,ప్రజా

సంఘాల దళిత సంఘాల డిమాండ్



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో :** షాద్ నగర్ పట్టణంలోని దళిత మహిళను షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో అర్ధరాత్రి లాకప్ హింసకు గురి చేసి,థర్డ్ డిగ్రీ ప్రయోగించిన దళిత మహిళ సునీతను చీర విప్పి,నిక్కర్ తొడిగి కర్రలతో బెల్టులతో పోలీసులు చితకబాదిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే బాధితురాలికి న్యాయం చేయాలని అర్ధరాత్రి మహిళను చిత్రహింసకు గురిచేసినా బాధ్యులైన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి,పోలీసు క్రైమ్ సిబ్బంది రఫీ,మోహన్ లాల్



,కరుణాకర్,అఖిల,వీరిపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తో పాటు సర్వీస్ నుండి పూర్తిగా తొలగించాలని ప్రతిపక్ష ప్రజాసంఘాల దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు ఇదే క్రమంలో చిత్రహింసకు గురైన బాధితురాలు షాద్ నగర్ కమ్యూనిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది ఆమెను ఎస్సీ ఎస్టీ కమిషన్ బృందం తో పాటు ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రజా సంఘాల నేతలు దళిత సంఘాల నాయకులు పరామర్శిస్తున్నారు ప్రజా పాలనలో ఇదేం దాష్టికం అంటూ ఓవైపు మాజీ మంత్రి కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,లాంటివారు ఎక్స్ లో ట్విట్టర్లో పోలీసుల తీరును ప్రశ్నిస్తున్నారు..

అసలు నిందితులు ఎవరు.!

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న దళిత మహిళ సునీత కేసులో అసలు నిందితులు ఎవరు బాధితురాలు సునీతనే దొంగతనం చేసింది అని గ్యారెంటీ లేదని ఓవైపు పోలీసులు చెబుతూనే మరోవైపు చిత్రహింసలకు గురి చేసిన నేపథ్యంలో అసలు దొంగతనానికి పాల్పడింది ఎవరు ఈ కేసులో అసలు నిందితులు ఎవరు సైంటిఫిక్ ఎవిడెన్స్ క్లూస్ టీమ్ లాంటి వాటిపై పోలీసులు ఎందుకు దృష్టి పెట్టలేకపోయారు అసలు ఇంత దారుణానికి పోలీసులు పాల్పడడానికి కారణాలు ఏంటి అనేది మరో చర్చ.

## వీర బ్రహ్మంగారి అనాధ ఆశ్రమంలో అన్నదానం

**అక్షర విజేత,చొప్పదండి:** ప్రముఖ సామాజికవేత్త,కవి, రచయిత ఇండియన్ ఐకాన్ అవార్డు గ్రహీత మహానంది అవార్డు పురస్కార గ్రహీత ఎక్సైడ్ కానిస్టేబుల్ పసుల రవికుమార్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని, సోమవారం నగరంలోని వీరబ్రహ్మేంద్ర వృద్ధుల అనాధాశ్రమంలో అన్నదానం చేశారు. అనంతరం వృద్ధులకు , పండ్లు, పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, ఏ దిక్కులేని అనాధలకు వృద్ధులకు వృద్ధులకు సేవ చేస్తే దేవుడికి సేవ చేసినట్లేనని భావనతో తనవంతుగా అనాధాశ్రమంలో ఉన్న



వృద్ధులకు అన్నదానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. వారి సతీమణి మల్లీశ్వరి కుటుంబ సభ్యులు కూడా పాల్గొని, వయోవృద్ధులకు అన్న పానీయాలు వడ్డించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ పటేలు, కార్యదర్శి కామినేని మధుసూదన్, రాచమల్ల సుగుణాకర్ పటేల్ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# తల్లాడ మండలానికి ఉద్యానవన శాఖ అధికారిని నియమించాలి.

### తల్లాడ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డేలో వినతి పత్రం.

**అక్షర విజేత తల్లాడ:**భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు ప్రజా సమస్యలపై ఖమ్మం కలెక్టరేట్లో జరుగుతున్న గ్రీవెన్స్ డేలో సమస్యలపై వినతి పత్రాలు అందించారు.మండలం వ్యవసాయ ఆధారిత మండలం కనుక మన మండలంలో మిర్చి తోటలు అధిక ఎకరాల్లో సుమారుగా 8 నుంచి పదివేల ఎకరాలు ఆ తరువాత మామిడి రెండువేల ఎకరాలు పామ్ ఆయిల్ వెయ్యి ఎకరాలు పైగా రైతులు సాగు చేసుకుంటున్న సందర్భంలో రైతాంగానికి సూచనలు సలహాలు ఇవ్వడానికి ఉద్యానవన శాఖ అధికారి లేరని తల్లాడ మండలానికి ఇవన్నీ పర్యవేక్షించుకోవడం కోసం రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం కోసం ప్రత్యేకంగా మండలానికి ఉద్యానవన శాఖ అధికారినియమించాలని,వైద్య ఆరోగ్యం పై ప్రస్తుతం మండలంలోని గ్రామాలలో ప్రతి ఇంటికి వైరల్ ఫీవర్ ఉండి ప్రజలు ఎంతో అనారోగ్యానికి గురై ఖమ్మం పెద్ద ఆసుపత్రులకు పోతుంటే వారికి వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకుంటున్న సందర్భంలో వైద్యాధికారులు ప్రజలకు చేరువై వైద్యం చేయాలని ప్రజలు చెంతనే సీజన్లో ఉండాలని కోరారు.పశువైద్యులను నియమించాలని మండలంలో గత రెండు సంవత్సరాల బట్టి తల్లాడ కుర్నవల్లి పశువైద్యాధికారు లేడు మిగతా గ్రామాలకు లైవ్ స్టాక్ అసిస్టెంట్లు కూడా లేరు కనుక వెంటనే పశువైద్యాధికారులను లైవ్ స్టాక్ అసిస్టెంట్లను నియమించాలని, అన్నారుగూడెం గ్రామంలో అన్నారుగూడెం రైతు వేదికలో స్థానిక వ్యవసాయ విస్తరణాధికారి గత రెండు నెలల తరబడి లేరని దానివలన రైతులకు సూచనలు సలహాలు ఇచ్చేవారు లేరు కనుక రైతులు పలు రకాల ఇబ్బందులకు గురవుతున్నారు రైతులు ఇబ్బందులను తీర్చుకోవడం కోసం వెంటనే అన్నారుగూడెంలో గల రైతు వేదికలో పర్మినెంట్ ఏఈఓ ను నియమించాలని వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు,నాయకులు తేజావత్ బాలాజీ నాయక్,గాధ కృష్ణారావు, రాయల రమేష్,వాడవల్లి నాగేశ్వరరావు,చౌడా నాగేశ్వరరావు, చల్లా నరేష్,ఎల్లంకి సుధాకర్, పూలనరసింహారావ, కటికి నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మ రక్షణ కొరకు విద్యార్థులకు
# కరాటే ఎంతగానో ఉపయోగపడుతుంది

### ఎస్సై అనూష

### కరాటే లో సత్తా చాటిన లిటిల్ ఐలాండ్ విద్యార్థులు

**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి పట్టణంలోని లిటిల్ ఐలాండ్ విద్యార్థులు కరాటేలో తమ సత్తా చాటారు ఆత్మ రక్షణ కొరకు,అనుకోని ఘటనలు జరిగినప్పుడు విద్యార్థులు తమకు తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని చొప్పదండి ఎస్.ఐ జి.అనూష పేర్కొన్నారు.నల్గొండ జిల్లా నకిరేకల్ లో జరిగిన 38వ షోటా ఖాన్ కారాటే ఛాంపియన్ షిప్ 2024 పోటీలు రాపోల్సుదర్శన్ జడ్జి , సోమ్ల గాడ్ ఆర్గనైజర్ల ఆద్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో లిటిల్స్ ఐలాండ్ హైస్కూలచొప్పదండి కి చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరించి 3 గోల్డ్ మెడల్స్ హర్షవర్ధన్, కె .సహస్ర, ఎ . అరవింద్4 బ్రాంజ్ మెడల్స్ ఎం.నీరజ, బి. శ్రీహిత, యు. రేశ్వంత, బి. సాయి చరణ 4 సిల్వర్ మెడల్స్ పి.బృందన్ బి.సాయికేతన్,ఎ. రేతేష్, ఎం. అక్షయలు సాధించి ఓవర్ ఛాంపియన్ షిప్ కప్ గెలుపొందారు. అలాగే 2025 జనవరిలో జరిగే ఇంటర్నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలకు కూడా అర్హత సాధించారు.ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ జి అనుష మాట్లాడుతూ. విలువలతో కూడిన విద్యను అందించడంతోపాటు, మానసిక మరియు శారీరకంగా పిల్లల ఎదుగుదలకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని నమ్మి విద్యార్థులను క్రీడల వైపుకు ప్రోత్సహిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ కె.రవి కుమార్ ను,విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన పటిష్టమైన శిక్షణనిచ్చిన కరాటే మాస్టర్ సుంకె రాజు లను అనూష అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆరు సంవత్సరాల నుండి
# పట్టాదార్ పాస్ పుస్తకం కోసం రైతు నిరీక్షణ.

### తాసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు.

### పాస్ పుస్తకం రాకపోవడంతో ప్రజావాణిలో నేడు ఫిర్యాదు.



**అక్షర విజేత బోనకల్ :** మండల పరిధిలోని మోటమర్రి గ్రామానికి చెందిన మందా రవికుమార్ అనే రైతు తన భార్య మంద కృష్ణకుమారి పేరు మీద 2011 వ సంవత్సరంలో కొల్లిపాక వేణుగోపాలరావు అనే వ్యక్తి నుండి సర్వేనెంబర్ 73/ఆ/3 లో 2-39 కుంటల వ్యవసాయ భూమిని కొనుగోలు చేయడం జరిగినది. తను కొనుగోలు చేసిన వ్యవసాయ భూమికి పట్టాదార్ పాస్ పుస్తకం కోసం తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా 2- 39 కుంటలకు కాను 1-39 కుంటలు మాత్రమే పాస్ పుస్తకం రావడం జరిగినదని,మిగిలిన ఎకరం పొలం తన పొలం పక్కనే కొల్లిపాక జగ్గమ్మ ద్వారా 74 సర్వే నెంబర్ లో కొనుగోలు చేసిన మోటమర్రి గ్రామానికి చెందిన గోదా లక్ష్మి భర్త స్వామి అనే మహిళ పేరు మీద పాస్ పుస్తకం రావడం జరిగినదని,ఇదే విషయంపై 2018 వ సంవత్సరం నుండి నేటి వరకు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా కానీ తన సమస్య పరిష్కారం కావడం లేదని ఇప్పటివరకు సుమారు ఐదుగురు తహసిల్దార్లు మారిన తన సమస్య మాత్రం ఇలాగే ఉందని నేడు మండల కేంద్రంలో ప్రజావాణి ఏర్పాటుచే చేసిన సందర్భంగా తన సమస్యను ప్రజావాణిలో ఫిర్యాదు చేయటానికి వచ్చానని మీడియాకు తెలియజేయడం జరిగినది. తాను కొనుగోలు చేసిన వ్యవసాయ భూమి కొలిపాక వేణుగోపాలరావు పాత పట్టాదారు పుస్తకం పాటు తన కొనుగోలు చేసినట్లు అగ్రిమెంటు, పాత పహనీలు అన్ని ఉన్నా కానీ తనకు మాత్రం ఎకరం పొలం పాస్ పుస్తకం రావడంలేదని తాను కొనుగోలు చేసిన నాటి నుండి రైతుబంధు, బ్యాంకులో రుణం లాంటివి తాను నష్టపోయినట్టు రైతు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు ఎకరం పొలం కు పాస్ పుస్తకం ఇప్పించగలరని కోరుతున్నాడు.

# ప్రజా సమస్యల దిశగా కృషి
# కృషి చేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే

**అక్షర విజేత జుక్కల్** కామారెడ్డి జిల్లా జుక్కల్ నీయువర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన ప్ర జల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం దిశగా కృషి చేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు .అనంతరం పెద్ద కొడప్గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి మరియు సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త,సామాజిక సేవాకర్త సాయిరెడ్డి గారు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..



# స్వచ్ఛదనం పచ్చదనం

### జడ్.పి.హెచ్.ఎస్ కొండపాక విద్యార్థుల ర్యాలీ

**అక్షర విజేత కొండపాక** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ కొండపాక విద్యార్థులతో ర్యాలీ నిర్వహించనైనది




ర్యాలీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్ పిడి నర్రా భాస్కర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ సెక్రెటరీ నరేష్ స్పెషలాఫీసర్ మేడం గ్రామపంచాయతీ కార్మికులు ఆశా కార్యకర్తలు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు స్వచ్ఛత గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది గ్రామ ప్రధాన వీధుల గుండా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు స్వచ్ఛదనం పచ్చదనం ఆవశ్య కథ గురించి వివరించనైనది.

# సమస్యల పరిష్కారం
# కృషి చేద్దాం.

### నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులుగా శివకుమార్.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:**నేషనల్ హ్యూమన్ రైట్స్ చౌదరి గూడ మండలం కమిటీ అధ్యక్షుడిగా సింగరామోని శివకుమార్ ను ఎంపిక చేసినట్లు రంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీ బాలు సూరమోని తెలిపారు.ఈ మేరకు శివ కుమార్ కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ మాట్లాడుతూ,,భవిష్యత్తులో జాతీయ మానవ హక్కుల కమిటీ ద్వారా ప్రజలకు మరింత సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు.తమపై నమ్మకంతో జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షుడిగా నియమించినందుకు గాను నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళంపెల్లి హుస్సేన్ కు,జిల్లా జాయింట్ సెక్రటరీకి కృతజ్ఞతలు తెలిపారు.నియామక పత్రాన్ని అందజేసిన వారిలో ఫరూక్ నగర్ మండలం అధ్యక్షులు దిర్శినం శంకర్,కొత్తూరు మండలం అధ్యక్షులు శంకర్ నాయక్,ఉన్నారు...

# జుక్కల్ ఎమ్మెల్యే తోట
# లక్ష్మీకాంతారావుకు నిరసన సెగ

**అక్షర విజేత జుక్కల్**ఏ కార్యక్రమానికి వచ్చాము. తమాషాలు చేసుకుంటూ కూర్చున్నారంటూ ఫైర్ అయినా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు. ఎన్నికల్లో గెలిస్తే రోడ్డు పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చి తీరా గెలిచాక ఇచ్చిన హామీను పట్టించుకోవడం లేదంటూ వెంటనే రోడ్ల పనులు ప్రారంభించాలని జుక్కల్ యువకులు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావును అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. జుక్కల్ లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమలో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ముగించుకొని వెళ్తుండగా యువ కులు రోడ్డుపై వచ్చి ఆందోళన కి దిగారు.ఆందోళన చేస్తున్న యువకులతో తమాషాలు చేస్తున్నారా, ఏదైనా సమస్యలు ఉంటే క్యాంప్ ఆఫీస్ లో సంప్రదించాలని ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అన్నారు.



అక్షర విజేత

## స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు పట్టణ కౌన్సిలర్లు.



**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా కొల్లాపూర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి స్వచ్ఛదనం-పచ్చదనం పై అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీని నిర్వహించడం జరిగింది..బిఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరం మొక్కలను నాటి సంరక్షించడం వలన అనేక రోగాలను నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చని అన్నారు.అలాగే మన పరిసరాలను తప్పక పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల బారిన పడుకుండ రక్షించుకోవచ్చన్నారు..బి

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తో మున్సిపల్ కమీషనర్ పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు,పట్టణంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

**అక్షర విజేత, కొమురవెల్లి:**చేర్యాల మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి మాతృమూర్తి మంగోలు పుష్ప (53) ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన విషయం విధితమే. ఈ సందర్భంగా సోమవారం రోజున పుష్ప దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పుష్ప చిత్ర పటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆమె మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి భరోసా కల్పించారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఉన్నారు.

# కాంగ్రెస్ హయాంలో మహిళలకు రక్షణ కరువు.

థర్డ్ డిగ్రీ వాడాలని ఎవరు చెప్పారు.

భద్రత లేదు,గౌరవం అసలే లేదు

లిబీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకురాలు రాజ్యలక్ష్మి మండిపాటు.

సునీత కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి

సునీతను కొట్టిన పోలీసులు ఉద్యోగం నుండి తొలగించాలి

**అక్షర విజేత,రంగారెడ్డి బ్యూరో** :కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు లేకుండా పోయిందని మండిపడ్డారు భారత రాష్ట్ర సమితి రాష్ట్ర సీనియర్ నాయకురాలు గడ్డం రాజ్యలక్ష్మి.. తాటికలు ఉపయోగించి,గుర్రైన ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోలీసు బాధితురాలు సునీతను సోమవారం సాయంత్రం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ..సునీత ఆమె భర్త కుమారుడిని నిర్ధాక్షణ్యంగా కొట్టిన సిఐ రాంరెడ్డి తదితర పోలీసు సిబ్బందిని సస్పెన్షన్ వేటుతో సరిపెట్టకుండా ఉద్యోగాల నుండి పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. పోలీసులు కొట్టిన దెబ్బలకు సునీత కూలినాలి పని కూడా చేసుకోలేదని అందుకే ప్రభుత్వం ఆమెకు 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.13 ఏళ్ల కొడుకు జగదీష్ ను కూడా పోలీసులు కొట్టడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ ప్రతి ఒక్కరిని గుండెలో పెట్టుకొని చూసుకుంటే కాంగ్రెస్ పాలనలో మహిళలను పోలీసులతో గుండెలపైన తన్నిస్తున్నారని ఆవేదన చెందారు.మహిళలకు కాస్తయినా గౌరవం ఇవ్వలేని ఈ ప్రభుత్వంలో బేషరతుగా మహిళా సమాజానికి శోభన చెప్పడమే కాకుండా సునీత కుటుంబాన్ని పూర్తిస్థాయిలో ఆదుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనకు ఉద్యమిస్తామని హెచ్చరించారు...



# అధికారుల నాయకుల సహకారం మరువలేనిది.

పదవి శాశ్వతం కాదు ప్రజా సేవే ముఖ్యం.

ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు.

**అక్షర విజేత తల్లాడ:**అధికారుల నాయకుల ప్రజల సహకారం మరువలేనిది అని తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అన్నారు. గత ఐదు సంవత్సరాల పదవిలో అధికారులు నాయకులు ప్రజలు ప్రజా పాలనలో తనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారని పదవి శాశ్వతం కాదు ప్రజాసేవే శాసితవాణి సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో అన్నారు.నాకు వేరే వ్యాపకాలు లేవు కేవలం ప్రజాసేవే నా వ్యాపకం తప్ప ఏదేమైనా మీరిచ్చిన సహకారం సహాయత నేనెన్నటికీ మర్చిపోలేని మీరిచ్చిన ఈ సహకారంతో మీరు ఆశించిన విధంగా నా జీవితాన్ని ప్రజాసేవలో వినియోగించడానికి,మరింత విస్తృతం చేయడానికి నా శక్తి సామర్థ్యాలను మించి పాటుపడతానని ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐదు సంవత్సరాలు పదవి కాలం ముగిసిన సందర్భంగా వారికి ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ నేను ఈ ఐదు సంవత్సరాలు మండలాన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో నడిపించడానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు,నా తోటి ఎంపీటీసీలకు,అధికారులకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఏదైనా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటే దానిని లీడ్ చేస్తున్న వారిది కాదు, వారి సమాచార సిబ్బంది సహకారంతోనే ఫలితాలు ప్రగతిని



సాధిస్తాయని మండలంలో ప్రగతిని పరిచయం చేసిన ప్రతి ఒక్క ఎంపీటీసీ,సర్పంచ్ లకు,ప్రజా ప్రతినిధులకు అధికార యంత్రాంగాలు కీలకమని ఇటువంటి సమిష్టి కృషితో పనిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ వీడ్కోలు సభను ఉద్దేశించి అధికారులు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో మన మండలానికి ఒక ప్రొఫెషనల్ పొలిటిషన్ దొరికాడని, అంతేకాకుండా,మండలంలో జనరల్ బాడీ,తదితర సమావేశాలు నిర్వహణలో సమర్థవంతంగా నిర్వర్తించేవాడని నిజంగా మాకు విధి నిర్వహణకు ఒక ప్రత్యేక షెడ్యూల్ ఇచ్చి పక్కా ప్రణాళిక బద్ధంగా పనిచేయడానికి దోహదపడ్డారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,జడ్పిటిసి దిరిశాల ప్రమీల,ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి,అన్ని గ్రామాల ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,అన్ని శాఖల సవార్డినేట్స్ పాల్గొన్నారు.

# ఐజ పట్టణంలో గల ఎస్సీ బీసీ హాస్టల్ లో గత వారం రోజుల క్రితం విద్యార్థుల కిడ్నాప్ కు ప్రయత్నం

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన భయంకర సంఘటన

ఒక విద్యార్థి కిడ్నాపర్ల చేతిలో నుండి తప్పించుకున్నట్టు విద్యార్థుల వెల్లడి

అర్ధరాత్రి, పట్టపగలు తేడా లేకుండా విద్యార్థులను హాస్టల్లో నిద్రిస్తున్న వారిని మత్తుమందు జల్లి కిడ్నాప్

పిల్లలు కేకలు వేయడంతో 6వ తరగతి విద్యార్థి నీ వదిలి పారిపోయారని విద్యార్థులు ఆరోపణ

ఒక కిడ్నాప్ కు పది రోజులు మరో ప్రయత్నానికి ఐదు రోజులు గడుస్తున్న నేటికీ బయటికి రాని సమాచారం

70 శాతం మంది విద్యార్థులు హాస్టల్ కాల్ చేసి ఇండ్లకు వెళ్లి నేటికీ రాని వైనం

విద్యార్థి నాయకులతో చెప్పి వాపోయిన ఐజ బీసీ ఎస్సీ హాస్టల్ విద్యార్థులు

రోజు సాయంత్రం బి ఆర్ ఎస్ వి ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులు వెళ్లి విద్యార్థులకు ధైర్యం చెబుతున్న నేటికీ హాస్టల్కు రాని విద్యార్థులు

హాస్టల్ వార్డెన్ పూర్తి బాధ్యత వహించి , వారిని విధుల్లోంచి తొలగించాలి

**అక్షర విజేత గద్వాల్ టౌన్**

జోగులాంబ గద్వాల జిల్లా ఐజా పట్టణంలో గల ఎస్సీ బీసీ హాస్టల్ లో గత పది రోజుల నుండి కిడ్నాప్ భయంతో విద్యార్థులు 70




శాతానికి పైగా కాలు చేశారు.. మొహరం మరుసటి రోజు కేశవరం గ్రామానికి చెందిన బీసీ హాస్టల్ విద్యార్థి టెన్త్ క్లాస్ రమేష్ బయటకు మలవిసర్జనకు వెళ్లగా గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళగా గద్వాల్ నుండి పారిపోయి కాచిగూడ ,గుంటూరు తదితర ప్రాంతాలు ట్రైన్ లో మెలుకువ లేకున్నా తిరిగానని ఒకరోజు సమయం తర్వాత నంద్యాల్లో పూర్తి మెలకువ వచ్చి కొంతమంది సహాయం తీసుకుని అక్కడనుండి తన తల్లిదండ్రులకు కాల్ చేసి కర్నూల్ లో నుండి తన తల్లిదండ్రుల దగ్గరకు చేరి వచ్చానని, తెలిపారు.అనంతరం పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చామని, టి సి తీసుకుని వేరే పాఠశాలకు వెళ్లిన రమేష్,రెండు రోజులకు కూడా విద్యార్థి లేకపోవడాన్ని గుర్తించని హాస్టల్ వార్డెన్, ఇబ్బంది అవుతుందని తెలిసి వెంటనే ట్రాన్స్ఫర్ చేయించుకుని అలంపూర్ బీసీ హాస్టల్ కి వెళ్లిపోయిన వార్డెన్ ఎస్సీ బాలుర హాస్టల్ లో అర్ధరాత్రి విద్యార్థిని ఎత్తుకెళ్తుండగా చూసిన కేకలు వెయ్యడంతో అక్కడే వదిలేసి వెళ్ళారన్న విద్యార్థులు గత వారం రోజుల క్రితం అర్ధరాత్రి సమయంలో ఎస్సీ హాస్టల్లో నిద్రిస్తున్న విద్యార్థులలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థిని రూమ్ లో నుండి దుప్పటి కప్పుకుని వెళ్తుండగా కొంతమంది విద్యార్థులు చూసి పీకలు వేయడంతో అక్కడే వదిలేసి వెళ్లిపోయారని ఆ విద్యార్థి మరుసటి రోజు ఉదయం వరకు కూడా మెలుకువ రాలేదని తెలిపారు... అయితే ఈ విషయాన్ని హాస్టల్ వార్డెన్ కు మరుసటి రోజు తెలుపగా పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చారని ఈ ఎస్ఐ హాస్టల్ దగ్గరకు పోలీస్ లను పంపించారని అని పంపించారని విద్యార్థులు తెలిపారు... విద్యార్థిని కిడ్నాప్ కు ప్రయత్నించిన రోజు నుండి 70 శాతం మంది విద్యార్థులు హాస్టల్ కాల్ చేసి సొంత ఊర్లకు వెళ్లారని భయంతో నేటికీ బికిబిక్కుమంటున్నారని విద్యార్థులు కూడా హాస్టల్ కు రావట్లేదని, హాస్టల్ లో నిద్రించాలంటే భయంగా ఉందని తెలిపారు.... రెండు రోజులుగా విద్యార్థి నాయకులు రాత్రిపూట హాస్టల్ లో ఉంటూ భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.... గతంలో ఎప్పుడూ కూడా ఇలాంటివి చూడలేదని , ప్రభుత్వ వైఫల్యమే వీటికి కారణమని, గత కొన్ని నెలలుగా పిల్లలని కిడ్నాప్ లు చేసేవారు తిరుగుతున్నారని ప్రజలు భయపడుతున్న ఎలాంటి భరోసా కల్పించట్లేదని విద్యార్థి నాయకులు తెలిపారు.ఉన్నత అధికారులు కలెక్టర్, జిల్లా ఎస్పీ ఈ విషయం పై సమగ్ర విచారణ జరిపించి నిజానిజాలు తేల్చి విద్యార్థులకు భరోసాను కల్పించాలని, మరలా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థి నాయకులు బి ఆర్ ఎస్ వి జిల్లా నాయకులు వి. వీరేష్ , విద్యార్థి సంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నామని, విచారణ చేపట్టి ఇద్దరు బీసీ, ఎస్సీ వార్డెన్ లపై చర్యలు తీసుకోవలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

# రైతులకు మద్దతు ధరలు లభించేలా కృషి చేస్తా

**తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి**

**తాండూరు లో కొలువుదీరిన నూతన వ్యవసాయ పాలకవర్గం..**

**అక్షర విజేత, తాండూర్:**నేను రైతును.. రైతు సమస్యలు నాకు తెలుసు రైతులకు మద్దతు ధరలు లభించడం లేదు ,మద్దతు ధరలు వారికి లభించేలా కృషి చేస్తా అనితాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా పట్లోళ్ల బాల్ రెడ్డి అన్నారు.సోమవారం తాండూరులో స్పీకర్ రాష్ట్ర మంత్రులు అతిరథ మహారతుల మధ్య ఆయన వికారాబాద్ జిల్లా తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి చైర్మన్గా ప్రమాణస్వీకారం చేశారు. అతిరథ మహారథుల సమక్షంలో నూతన మార్కేట్ కమిటీ పాలకవర్గ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , బుయ్యని మనోహార్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరైనారు. తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పట్టోళ్ళ బాల్ రెడ్డి , బషీరాబాద్ మార్కేట్ కమిటీ చైర్మన్ గా మాధవ రెడ్డి తో అగ్రికల్చర్ అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యులు రమేష్ మహారాజ్ , తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వసుజాత , చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య , పార్లమెంట్ మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నీరజ బాల్రెడ్డి, భారీ ఎత్తున నియోజకవర్గం వ్యాప్తంగా పలు గ్రామల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**భారీ ఎండ్లబండ్ల ర్యాలీతో అసెంబ్లీ స్పీకర్, మంత్రులకు ఘన స్వాగతం పలికిన తాండూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు..**

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి సోమవారం ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు పట్టణంలో ఎమ్మెల్యే బుయ్యని



మనోహార్ రెడ్డి ఆధ్వర్యంలో విలియమ్ మూన్ చౌరస్తా నుండి ఎస్ వీ ఆర్ గార్డెన్స్ వరకు భారీ ఎండ్లబండ్ల ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు .కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, నూతన మార్కేట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్ , ఆర్య వైశ్య చైర్ పర్సన్ సుజాత, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# కబ్జాదారులపై చర్యలు తీసుకోండి

**- రైతుల భూములను ఆక్రమించుకునే వారిని వదలొద్దు**

**- ఎంతటివారైనా చట్టరీత్యా చర్యలు తీసుకొండి**

**- గంజాయి విక్రయాలపైనా ఉక్కు పాదం మోపండి.**

**- సీపీ సునీల్ దత్ కు మంత్రి శ్రీనివాస రెడ్డి ఆదేశాలు**

**అక్షరవిజేత,నేలకొండపల్లి :**రైతుల భూములు ఆక్రమించుకుంటూ వారి ఆత్మహత్యలకు కారణమవుతున్న కబ్జాదారులను బొక్కలో వేయాలని... వారు ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలకు పూనుకోవాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాలు జారీచేశారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో ఖమ్మం సీపీ ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శాంతిభద్రతలకు సంబంధించిన పలు అంశాలపై వారిరువురు చర్చించారు. తప్పుడు ధృవీకరణ పత్రాలను సృష్టిస్తూ ఆక్రమణలకు పాల్పడుతున్నా వారిపై దృష్టి సారించాలని సీపీకి సూచించారు. కొంతమంది ప్రభుత్వ భూములను కూడా ఆక్రమించారని వారిని కూడా గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గంజాయి విక్రయాలు.. వాడకంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. వారిపై ఉక్కుపాదం మోపాలని పేర్కొన్నారు. గంజాయి మూలంగా యువత పెడదోవ పడతున్నారని దీన్ని అంతమొందించేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ ఠాణాల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఖచ్చితంగా అమలవ్వాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.



# స్వచ్ఛదనం- పచ్చదనంతో పల్లెలు అభివృద్ధి...

**అక్షర విజేత పెద్ద శంకరంపేట్:**నా గ్రామం నా గౌరవం అనే కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ దానం పచ్చదనంతో గ్రామాల్లో పరిశుభ్రత ఉంటుందని పెద్ద శంకరంపేట ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా తెలిపారు. సోమవారం పెద్ద శంకరంపేట మండలం బద్దారం గ్రామంలో విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆగస్టు 5 తారీకు నుండి 13 వరకు పారిశుద్ధం పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గ్రామంలో తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలని ప్రతి ఒక్కరు దోమల నివారణకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలో పరిశుద్ధ మొక్కలు పెంపకం వ్యక్తిగత పరిశుభ్రత సీజనల్ వ్యాధుల వల్ల కలిగే దుష్ప్ర ప్రభవాలు వంటి అంశాల గురించి చర్చించారు. ఆమె వెంట గ్రామ కార్యదర్శి, ప్రభుత్వ ఉపాధ్యాయులు అంగన్వాడి సిబ్బంది ఆశా కార్యకర్తలు ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్ట్ మిన్పూర్ శ్రీనివాస్ ను పరామర్శించిన ఎమ్మెల్యే రోహిత్ రావు

**సుశీలకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రోహిత్**

**అక్షరవిజేత,పాపన్నపేట**సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు, ఆంధ్రజ్యోతి విలేఖరి మిన్పూర్ శ్రీనివాస్ ను సోమవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పరామర్శించారు. విలేఖరి శ్రీనివాస్ మాతృమూర్తి సుశీల ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో దశదినకర్మ రోజు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరై దివంగత సుశీల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ రైతు కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, మండల రైతు కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేరి శ్రీకాంత్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ అప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల శ్రీనివాస్, నరేందర్ గౌడ్, ఎండి గౌస్, ఎండి బాబర్,మూశెట్టి కిష్టయ్య,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సిద్దిపేట పట్టణంలో... స్వచ్ఛదనం... పచ్చదనం

**అక్షర విజేత సిద్దిపేట**కార్యక్రమాన్ని 23వ వార్డులో భారత్ నగర్ లోని కల తిరుగుతూ స్థానిక నాయకులు ఎస్ హెచ్ జి లు వార్డు యూత్ కమిటీ సభ్యులతో కలసి పర్యటిస్తూ వార్డు ప్రజలకు తడి పొడి హానికరమైన చెత్తను వేరు చేయు విధానము చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకం కరుణాకర్ ప్రబోజి దయాకర్ వడ్డేపల్లి సూర్యనారాయణ.అత్తిలి కృష్ణ.ప్రకాష్ శ్రావణ్ కుమార్ వాడు అధ్యక్షులు రవి ఆర్పి లావణ్య ఏఎన్ఎం శ్రీవాణి ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది సదా మీ సేవలో మీ నాయకం లక్ష్మణ్ 23 వ వార్డు కౌన్సిలర్

# మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్



**అక్షర విజేత గద్వాల్ టౌన్** గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చిన దశరథం సోమవారం గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ ని వారి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ గద్వాల పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీను కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.కోటేష్ నాగులుయాదవ్ క్రాంతి కమ్మరిరాము వడ్డేకృష్ణ గాంధీ మరియు తదితరులు ఉన్నారు.

# బురదలో నిలబడి బిఆర్ఎస్ శ్రేణుల నిరసన



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కాగజ్ నగర్ పట్టణంలోని బురద గుంటలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు నిలబడి నిరసన వ్యక్తం చేశారు. నియోజకవర్గ కన్వీనర్ శ్యామ్ రావు మాట్లాడుతూ..స్థానిక పట్టణంలోని హనుమాన్ మందిర్, బాలభారతి పాఠశాల వద్ద ప్రతిరోజు పేపర్ మిల్లుకు హెవీ లోడ్తో వచ్చే లారీల వల్ల రోడ్డు గుంతలు పడి బురదమయమై ప్రజలు నడవలేని పరిస్థితిల్లో ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. వెంటనే రోడ్లు సమస్య పరిష్కరించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు.

# సిద్దిపేట డిగ్రీ కళాశాలలో బి ఆర్ ఎస్ వి నూతన కమిటీ ఎన్నిక

**అక్షర విజేత సిద్దిపేట**సిద్దిపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ వి కళాశాల కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా ఎంపికైన విద్యార్థులకు బి ఆర్ ఎస్ వి బృందం ఎన్నిక పత్రాన్ని అందించి శాలువాతో సత్కరించారు. తృతీయ సంవత్సరానికి చెందిన ఉదయ్ కుమార్ని కళాశాల అధ్యక్షులుగా నియమించారు. గర్ల్స్ కమిటీ అధ్యక్షురాలిగా కుమ్మరి రమదేవిని, కన్వీనర్ గా రమ్యను నియమించారు.



# దేవరకొండలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై అవగాహన ర్యాలీ...



అక్షరవిజేత, దేవరకొండ టౌన్దేవరకొండ పట్టణంలోని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా దేవరకొండ పట్టణంలోని 20 వార్డులో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛదనం పచ్చదనంపై అవగాహన కల్పించారు. కమిషనర్, చైర్మన్, వార్డు కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ.. ఈనెల 5 నుంచి 9 వరకు వార్డులో ప్రజలతో స్వచ్ఛదనం, ప్లాస్టిక్ నివారణ, మురికి కాలువలను శుభ్రపరచుట, పిచ్చి చెట్లను తొలగించుటపై అవగాహన నిర్వహించాలని తెలిపారు. ఆశా, ఆర్ పి ఏఎన్ఎం,వార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు....

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'స్వచ్ఛదనం- పచ్చదనం'



అక్షర విజేత సిద్దిపేటసిద్దిపేట డిగ్రీ కళాశాల ఆవరణలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఆరుబయట ప్రదేశాల్లో ఉన్నటువంటి చెత్తను సేకరిస్తూ, పరిసరాలను పరిశీలించారు. కళాశాలలో ప్రతి నెలలో ఒకరోజు విద్యార్థులందరు శ్రమదానం నిర్వహించేలా చూడాలని కళాశాల ప్రిన్సిపాల్ సునీత కి సూచించారు. మన చుట్టూ పరిసరాలు బాగుంటేనే.. మనం ఆరోగ్యంగా ఉంటామని అన్నారు.

# 'సమస్యల పరిష్కారానికి కృషి' మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజనర్స్,

అక్షర విజేత సిద్దిపేటసిద్దిపేటలోని 14వ వార్డులో సమస్యల పరిష్కారం సహా వార్డు అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తామని మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజనర్స్, వైస్ ఛైర్మన్ కనకరాజు, సిద్దిపేట పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి పేర్కొన్నారు. 14వ వార్డుకు బీఆర్ఎస్ ఇన్చార్జిగా మాజీ కౌన్సిలర్ కంటెం రాజును నియమించారు. ఈ సందర్భంగా వార్డులో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సిద్దిపేట ప్రజావాణిలో 50 మంది దరఖాస్తులు

అక్షర విజేత సిద్దిపేటసోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి లో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ ప్రజావాణి వినతులు ఆయా శాఖల అధికారులు అర్జి దారులు మళ్లీ అర్జి పెట్టుకోకుండా సత్వరమే పరిష్కరించి న్యాయం చేయ్యాలన్నారు.భూ సంబంధిత, ఇండ్లు, ఆసరా పింఛన్లు మొత్తం దరఖాస్తులు 50 స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మునిసిపాలిటీ లో స్వచ్ఛదనం పచ్చదనం

## పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం

## మునిసిపల్ ఛైర్మెన్ కరుణశ్రీ సాయినాథ్



అక్షర విజేత, పెబ్బేరు:వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెబ్బేరు మునిసిపాలిటీలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు మునిసిపల్ కార్యాలయం నుండి సుభాష్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ర్యాలీలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పెబ్బేరు గ్రంథాలయ ఆవరణలో శ్రమదానం నిర్వహించి గ్రంథాలయ పరిసరాలను శుభ్ర పరిచారు.అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు.ఇంటి ఆవరణలో చెత్త,పాత వస్తువులు ఉన్న యెడల వాటిలో నీరు నిల్వ ఉండి,దోమలు పెరగటం తో వివిధ వ్యాధులు రావడానికి కారణం అవుతాయని,పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం తప్పనిసరి అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్, మునిసిపల్ కమీషనర్,వార్డ్ కౌన్సిలర్లు,స్థానిక తహశీల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓ,ప్రత్యేక అధికారులు,వార్డు ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు

# అమరజీవి బోడేపూడి 27 వర్ధంతి సభ

అక్షర విజేత ఖమ్మం టౌన్ :-సిపిఐఎం ఖానాపురం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో బోడెపుడి 27వ వర్ధంతి కార్యక్రమం ఈరోజు దొంగల తిరుపతిరావు అధ్యక్షతన కామ్రేడ్ బోడెపుడి 27వ వర్ధంతి జరిగినది. కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు జిల్లా సెక్రటేరియట్ నెంబర్ కామ్రేడ్ బుక్కువీటి సరళ మాట్లాడుతూ బోడెపుడి రైతుబంధువుడుగా ఈరోజుకు మధిర ప్రాంతాల్లో ఆదర్శవంతమైన నాయకుడుగా వీరాజీలుతున్నారు మూడుసార్లు ఎమ్మెల్యేగా చేయటంతో పాటు ప్రతిపక్ష నాయకుడుగా ఆ రోజున ఎన్టీ రామారావు లాంటివాడే రాష్ట్రానికి ఏదన్న సూచనలు చేయాలి అంటే ప్రతిపక్షాలకి ప్రాధాన్యతిస్తూ కామ్రేడ్ బోడేపూడి వెంకటేశ్వర రావ్ ని ఈ సభకి ఎలా చేస్తే బాగుంటది అని సలహా తీసుకునేవారు కానీ ఈ రోజున ప్రభుత్వం ప్రతిపక్షాలు అడిగిన దానికి సమాధానం చెప్పవలసింది పోయి ఒక రౌడీల్లాగా వ్యవహరిస్తూ నోటికొచ్చిన బూతులు మాట్లాడుతూ ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న నాయకులు ఉన్న రోజుల్లో ఆనాడు బోడెపూడి వెంకటేశ్వరరావు మధిర ప్రాంతంలో ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజలకు అంటిపెట్టుకొని నీటి సమస్య వచ్చినప్పుడు నీళ్లు కాలవల్లో రాని టైంలో ఆరుతరుల పంటలకు ఇచ్చే నీటిని కాలువ కట్టల మీద రైతులతో పాటుగా రైతులతో పాటుగా ఒకళ్ళ తర్వాత ఒకలకు నీళ్లు పెట్టిస్తూ రాత్రిపూట కూడా కాలువ కట్టల మీదనే పడుకునేవారు ఇప్పుడు రాజకీయ పరిస్థితులు కార్పొరేట్ శక్తులు కులాలు మతాల పేరుతో విడగొట్టి రాజకీయ నేపథ్యం దేశాన్ని పరిపాలిస్తున్నారు కమ్యూనిస్టులు అవసరం ఎక్కువగా ఉందని అందుకే కమ్యూనిస్టు కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలకు కలుపుకొని పలిస్తే పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మెరుగు. సత్యనారాయణ, పిన్నింటి రమ్య, మహిళా సంఘం నాయకులు మెరుగు రమణ, ద్వారకా నగర్ శాఖ (బోడెపుడి చౌక్) కార్యదర్శి మండల కమిటీ సభ్యుడు కామ్రేడ్ సత్తెనపల్లి శ్రీను మండల కమిటీ సభ్యులు కే అమరావతి, వంగూరు రమ, అమరబోయిన అంజని, కురి వెంకటస్వామి, పోతురాజు వెంకటి, నెల్లుట్ల వెంకన్న, తిప్పర్తి నరసింహ, దంతాల నరసింహారావు, గొర్రె ముచ్చు నాగేశ్వరరావు, జట్ల ఆనందరావు, తోట నాగరాజు సీనియర్ నాయకులు వాసిరెడ్డి మల్లికార్జునరావు, వేదగిరి మురహరి,రాజారావు, ధనియాకుల నాగేశ్వరరావు పెద్ది నాగయ్య, వడ్డేపల్లి నరేంద్ర, నాగరత్నం, బొగ్గర పాపారావు , నంబూరి సత్యనారాయణ ,బోడెపూడి వీరభద్రం, నల్లమల సత్యనారాయణ, గాలి అంజయ్య, కోరిని వెంకటి,%ంచ% జాఫర్ మియా తదితరులు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి

అక్షర విజేత సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి ఆకస్మికంగా సిద్దిపేట పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను సందర్శించి వ్యాపారులు కూరగాయలు, ఆకుకూరలు, మేక మాంసం, చేపలను అమ్ముకోవడానికి మరియు హోల్ సేల్ వ్యాపారులు కూరగాయలు అమ్ముకోవడానికి ప్రభుత్వం కల్పించిన సౌకర్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సెక్రెటరీ వెంకటేష్ 5 సంవత్సరాల క్రితం 25 కోట్ల రూపాయలో కూరగాయలు, మటన్ చికెన్, చేపలు మరియు హోల్ సేల్ గా కూరగాయలను అమ్ముకోడానికి ప్రత్యేకమైన బ్లాక్ లను నిర్మించిందని వ్యాపారులకు వ్యాపారం చేయడానికి అవకాశం కల్పించిందని, మార్కెటింగ్ శాఖ ద్వారా సూపర్వైజర్, సెక్యూరిటీ, సానిటేషన్ వర్కర్స్ 14 మంది ఇందులో విధులు నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మేకలను కోయడానికి స్లాటర్ హౌస్ ఇర్కోడ్ లో ఉన్నదని అడిగి తెలుసుకొని వర్షాకాలంలో పరిశుభ్రతకు అధికప్రాధాన్యత ఇచ్చి మార్కెట్ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని వినియోగదారులకు నాణ్యమైన తాజా కూరగాయలు ఆకుకూరలు, మటన్, చికెన్ మరియు చేపలను మాత్రమే విక్రయించేలా పర్యవేక్షణ చెయ్యాలని అలాగే నిర్ణిత ధరలకు మాత్రమే కూరగాయలు. హోల్ సేల్ అమ్మకాలు జరిగేలా చూడాలని మార్కెటింగ్ సెక్రెటరీ ని ఆదేశించారు. ఏదైనా సమస్యలు ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకు రావాలని చూసించారు.

# శాఖపూర్ గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం



అక్షరవిజేత,పెబ్బేరు:ఆగస్టు 5 నుండి 9 వరకు వనపర్తి జిల్లాలో జరిగే స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పకడ్బందీగా ప్రణాళికలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు సోమవారంరోజు శాఖాపూర్ గ్రామ పంచాయతి సెక్రటరి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల,గ్రామ పంచాయతీ ఆవరణ,గ్రామ పరిసరాలు వీధి వీధి లో ప్ల కార్డుల తో ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలకు స్వచ్ఛదనం పచ్చదనం గురించి అవగాహన కల్పించారు.ఇంటి ముందు, ఇంటి పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాలలో,వీధులలో నీరు నిల్వ ఉండకుండా గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్,మాజీ వైస్ ఎంపీపీ బాలచంద్రా రెడ్డి,మాజీ ఎంపీటీసీ సత్యంసాగర్,గ్రామస్థులు రామకృష్ణ యాదవ్, శ్రవణ్ కుమార్,సందీప్ రెడ్డి,గుర్రంసహదేవుడు,జక్కుల మన్నెంనాయుడు, పాఠశాల ఉపాద్యాయులు, అంగన్ వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అక్షర విజేత

# 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**కలెక్టర్ పమేల సత్పతి**

**అక్షర విజేత,మానకొండూరు:**కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండలం, అన్నారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జిల్లా కలెక్టర్ అన్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో రోజు వారీగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలన్నారు. అన్నారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వార్డు ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. స్వయం సహాయక సంఘాలతో సమావేశాలు నిర్వహించి అందరినీ భాగస్వాములను చేయాలని సూచించారు. వ్యక్తిగత పరి శుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్టాండ్‌లలో పారిశుధ్యం పనులు చేపట్టడంతో పాటు, ప్రతీ శుక్రవారం డ్రైడేగా పాటిస్తూ మురుగు కాలువలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో అయిల్ బాల్స్ వేసి దోమల వృద్ధిని అరికట్టాలన్నారు. 'స్వచ్ఛ దనం-పచ్చదనం' కార్యక్రమంపై విద్యార్థులకు వ్యాసం, పద్యం, గేయా రచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా గ్రామంలో అధికసంఖ్యలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేయాలని చెప్పారు. కుక్కలు, కోతుల బెడద ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలను, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. ప్రకృతి వనాల్లో చనిపోయిన మొక్కలను తొలగించి కొత్తవి నాటాలని సూచించారు.



# రవాణా రంగా సమస్యల పరిష్కారానికి కృషి

**దేశ ఆర్థిక వ్యవస్థలో రవాణా రంగం కీలకం**

**కోదాడ లారీ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తా**

**భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**అక్షరవిజేత కోదాడ**దేశ,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో రవాణా రంగం కీలక పాత్ర పోషిస్తుందని భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల.అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ది కోదాడ లారీ అసోసియేషన్ స్వర్ణోత్సవ వేడుకల్లో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ పలు సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ పర్మిట్ విధానం అమలు చేయాలని,పాతలారీలకు గ్రీన్ టాక్స్ తగ్గించడంతోపాటు ఏపీ, తెలంగాణకు చెందిన వేల లారీలు కేవలం ఈ రెండు రాష్ట్రాల మధ్య సరుకు రవాణా చేస్తుంటాయని వీటికి కౌంటర్ సిగ్నేచర్ పర్మిట్లు జారీ చేస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరి లారీ యజమానులకు డబ్బు ఆదాయం అవుతుందని తెలిపారు. అదేవిధంగా పెరిగిన ఇన్సూరెన్స్,డీజిల్ ధరలతో రవాణా రంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉందని వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లారీ యజమానుల కష్టాలు తనకు తెలుసు అని వీలైనంత తొందరలో ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రవాణా రంగం దేశ,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మంత్రిని ఘనంగా సన్మానించారు. అంతకుముందు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పాల్గొని స్వర్ణోత్సవ వేడుకలను ప్రారంభించారు. కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు కనగాల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్ పోర్ట్ చైర్మన్ షణ్ముగప్ప, సౌత్ ఇండియా మోటార్ ట్రాన్స్ పోర్ట్ వైస్ ప్రెసిడెంట్అరవింద్ అప్పాజీ,ఏపీ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ నాయుడు, తెలంగాణ ప్రెసిడెంట్ అంజిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రామినేని. శ్రీనివాసరావు, తెలంగాణ జనరల్ సెక్రెటరీ దుర్గాప్రసాద్,కోదాడ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తూనం. కృష్ణ, మున్సిపల్ చైర్మన్ సామినేని.ప్రమీల,డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఎం వి ఐ జిలాని, ఆవుల. రామారావు, కొల్లు.ప్రసాదరావు, ఎండి. రఫీ, ఎలమందల. నరసయ్య, నాగేశ్వరరావు, నరసరాజు, పెద్ది. అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# శాంతా రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

**అక్షరవిజేత కోదాడ**విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని చదువుతోపాటు క్రీడలను రాణించాలని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అన్నారు.శాంతా రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవనామి కన్ స్ట్రక్షన్స్ గ్రూపు వారి సౌజన్యంతో కోదాడ మండల పరిధిలోని గుడిబండ, నల్లబండగూడెం, గొండ్రియల, కటకొమ్మగూడెం, గణపవరం, కొమరబండ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ముఖ్యంగా వాలీబాల్ ఆడేవారికి ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ రిటైర్డ్ ఐఆర్ఎస్, అసిస్టెంట్ కమిషనర్ జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు చందా. సుధాకర్ రెడ్డి పంపించిన క్రీడా దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు జి. కొండలరావు,బ్రహ్మారెడ్డి, రవి,రంగారావు, శ్రీధర్,పార్వతి, సుభద్ర తదితరులు పాల్గొన్నారు



# అయినాపూర్ గ్రామంలో స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం

**అక్షర విజేత, కొమురవెల్లి:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున అయినాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కొమరవెల్లి తహసిల్దార్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఐనాపూర్ హైస్కూల్ నుండి గ్రామపంచాయతీ వరకు ర్యాలీగా వెళ్లి గ్రామసభ నిర్వహించి పలు సమస్యలను గుర్తించి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రతిరోజు పలు సమస్యలను పరిష్కరించాలని గ్రామసభలో తీర్మానించుకోవడం అయినది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, మల్లం బాలయ్య, శ్రీనాద్ రెడ్డి, కర్రోల్ల రాజు, దేవరాయ రాజలింగం, మల్లం శేఖర్, కుక్కల సత్తయ్య, యూత్ నాయకులు పాల్గొన్నారు.



# 'పరిసరాలను పరిశు భ్రంగాఉంచుకోవాలి'

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కాగజ్ నగర్ మండలం దుర్గా నగర్ గ్రామపంచాయతీపరిధిలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్నిప్రారంభించారు. ముందుగా




విలేజ్ నం: 5 లోని హైస్కూల్ నుంచి రైతు వేదిక వద్దకు విద్యార్థులు, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎమ్మెల్యే హరీశ్ బాబు ర్యాలీలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు కాలుష్య నివారణకు చెట్టను నాటి సంరక్షించాలన్నారు.

# ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకుందాం

**అక్షర విజేత,ఎల్బీ.నగర్** ఆటోనగర్ ఇసుక లారీల



యాజమానుల సంఘం నిర్వహించబోయే ఎన్నికల కొరకు లా ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా చూడాలని లారీ యూనియన్ యాజమానుల సంఘం మాజీ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్,సీనియర్ నాయకులు బచ్చనబోయిన జగదీష్ యాదవ్ ఆధ్వర్యంలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్సై ని కలిసి విజ్ఞప్తి చేయండి జరిగింది.ఈ సందర్భంగా సుర్వి రాజు గౌడ్, జగదీశ్ యాదవ్ మాట్లాడుతూ.. ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం ఎన్నికలని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎలాంటి గొడవలకు తావు లేకుండా అందరం కలిసి కట్టుగా ముందుకు సాగాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్ కురుమ, కొండే శ్రీశైలం,మహేష్ యాదవ్,సుర్వి రవి గౌడ్,యాజమానుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 12 పిర్యాదులు

**అక్షర విజేత గద్వాల్ టౌన్**జోగులాంబ గద్వాల జిల్లా సోమవారం ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాదితుల నుండి 12 ఫిర్యాదులను అదనపు ఎస్పీ స్వీకరించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రతి ఫిర్యాదుపై ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా చర్యలు తిసుకొని బాధితులకు న్యాయం చెయ్యాలని జిల్లా అదనపు ఎస్పీ కె. గుణ శేఖర్ పోలీస్ అధికారులను ఆదేశించారు.అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన పిర్యాదుల పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదుల పై వెంటనే చర్యలు చేపట్టాలని,విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోని, నివేదికను అందజేయాలని అదనపు ఎస్పీ గారు పోలీస్ అధికారులను ఆదేశించారు. వచ్చిన పిర్యాదులలో.భూ వివాదాలు సంబందించి -08.గొడవలకు సంబందించి -02,మిస్సింగ్ కేసుకు సంబందించి -01.పంటను నాశనం చెయ్యటం గురించి -01 ఫిర్యాదులు వచ్చాయి.



# స్వచ్ఛదనం పచ్చదనం సిద్దిపేట హరితవణం

అక్షర విజేత సిద్దిపేటరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం సిద్దిపేట పట్టణంలో అన్ని వార్డులలో ఉదయం 9 గంటలకు ప్రారంభించి నిర్వహించడం జరిగింది. చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు,వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు,ఇంచార్జ్ కమిషనర్ ప్రేరణ 31,16,32,33,34 వార్డులలో కౌన్సిల్ సభ్యులతో కలిసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించటం జరిగింది.

స్థానిక నాయకులు, ఎస్ హెచ్ జి సభ్యులతో,యూత్ వార్డు సభ్యులు పట్టణ ప్రజలతో కలిసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. వార్డులలో పర్యటిస్తు పట్టణ ప్రజలకు చెత్తను తడి,పొడి,హానికర చెత్తగా వేరు చేసి ఇవ్వాలని అవగాహన కల్పిస్తూ వార్డులో అక్కడక్కడ ఉన్నటువంటి చెత్తను తొలగించడం జరిగింది. వార్డులలో పట్టణ ప్రజలు సైతం స్వచ్ఛందంగా పాల్గొంటూ శ్రమదానం చేస్తూ పిచ్చి మొక్కలు, చీదు ,చెత్త తొలగించడం జరిగింది.

జనసాంద్రత ప్రదేశాల శుభ్రత మనందరి బాధ్యత, మన వీధి అద్దంలా ఉంటే మన ఆనందానికి హద్దులు ఉండవు, చెత్త సమస్యను పరిష్కరిద్దాం తెలుగు రాష్ట్రంలో పరిశుభ్రత వెలుగులు విరజిమ్ముదాం అంటూ పలు స్లోగన్లతో కూడిన ప్లే కార్డ్ లను ప్రదర్శిస్తూ ర్యాలీ తీసి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఎర్ర చెరువు కట్టమీద ఉన్నటువంటి ప్లాస్టిక్ కవర్ లను , పేపర్ , పిచ్చి మొక్కలు తొలగించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దోమలు, ఈగల వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపిస్తాయని కావున మన ఇంటిని మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మన ఇంట్లో ఉండే నీటి హౌజ్ లలో, పూల కుండీలలో మరియు ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అలా నీరు నిలువ ఉండడం వలన వాటిలో దోమ లార్వా వృద్ధి చెందుతుందని తద్వారా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపిస్తాయని కావున ఎప్పటికప్పుడు వాటిని శుభ్రం చేసుకోవాలని అవగాహన కల్పించారు.

వార్డులోని ప్రజల ఇళ్ళ వద్దకు వెళ్లి ప్రతిరోజు ఇంటి వద్దకు మున్సిపల్ చెత్త వాహనం వస్తుందా, మీరు చెత్తను వేరు చేసి ఇస్తున్నారా, రోజు ఉదయాన్నే నల్లాలు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ వలన జరిగే అనర్థాలను వారికి వివరించి ప్లాస్టిక్ ను వాడకూడదని దాని వలన క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయని మనం కూరగాయల మార్కెట్ కు లేదా బయటికి వెళ్లినప్పుడు మన వెంట జ్యూట్ బ్యాగ్ లు, టిఫిన్ బాక్సులు గాని వెంట తీసుకువెళ్లాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

పట్టణంలో ఇప్పటికే అన్ని వార్డులలో అందుబాటులోకి తీసుకొచ్చినటువంటి స్టీల్ బ్యాంకులను పట్టణ ప్రజలు అన్ని శుభకార్యాలకు స్టీల్ బ్యాంకులను సద్వినియోగం చేసుకుంటున్నారని మిగతా వారు కూడా ప్లాస్టిక్ ప్లేట్లను, గ్లాస్ లను నిషేధిస్తూ ఇట్టి స్టీల్ బ్యాంకులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

ఇప్పటికే సిద్దిపేట పట్టణం ఎన్నో అవార్డులను పొందిందని సిద్దిపేటను స్వచ్ఛ సిద్దిపేట గా తీర్చి దిద్దుతూ మరిన్ని అవార్డులను పొందుటకు అందరూ కృషి చేయాలని , ఎక్కడలేని విధంగా మహిళల ఆరోగ్యం కొరకై సిద్దిపేట పట్టణంలో ఋతు ప్రేమ కార్యక్రమం సైతం నిర్వహించామన్నారు. పట్టణంలో వీధి కుక్కల బెడద తగ్గించుటకు అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రంలో వీధి కుక్కలకు జనన నియంత్రణ చేయడం జరుగుతుందని, చిన్న పిల్లలను ఒంటరిగా బయటికి పంపకూడదని , అవగాహన కల్పించారు.

అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత , సీజనల్ వ్యాధుల పట్ల వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్నటువంటి చెత్తను చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు, ఇంచార్జ్ కమిషనర్ ప్రేరణ విద్యార్థులతో మరియు ఉపాధ్యాయులతో కలిసి చెత్తను తొలగించటం జరిగింది.

కార్యక్రమంలో మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు.కౌన్సిల్ సభ్యులు బర్ల మల్లికార్జున్,మోయిజ్, బందారం శ్రీలత రాజు,కో ఆప్షన్ సభ్యులు సత్తయ్య,సయీద్, ప్రజాప్రతినిధులు గుడాల శ్రీకాంత్, బందారం రాజు,పాతూరి శ్రీనివాస్ మరియు మున్సిపల్ అన్ని విభాగాల ఉన్నతాధికారులు %d% సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి ఎమ్మార్వోకి మెమోరాండం ఇచ్చిన బిజేపీ దళిత మోర్చా

ఎన్నికలలో చెప్పినట్టుగా దళితులకు పథకాలు అమలు చేయాలని డిమాండ్

అక్షర విజేత, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వోకి మెమోరాండం మండల దళిత మోర్చా అధ్యక్షుడు బచ్చలి రాజు ఆధ్వర్యంలో సోమవారం రోజున అందజేయడం జరిగింది. అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు వెంటనే అందజేయాలని గత బిఆర్ఎస్ లో దళిత బంధులాగా మోసం చేయకుండా దళిత కుటుంబాలకు వెంటనే ఈ పథకం కింద గుర్తించి బే షరతుగా పథకం అమలు చేయాలని ఎస్సీ పకులాలకు బడ్జెట్లో 750 కోట్లు కేటాయించాలని ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయల చొప్పున చెల్లించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలో భాగంగా అంబేద్కర్ అభయస్తం దళిత కుటుంబాలకు ఆర్థికసాయం 12 లక్షల రూపాయలు, శాశ్వత ఇళ్ల నిర్మాణం కు 5 లక్షల రూపాయలు, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ కింద వారికి ఇవ్వాల్సిన రుణాలు సంవత్సరానికి 750 కోట్లు మరియు ఎస్సీ కార్పొరేషన్ కింద



యువతకు స్వయం ఉపాదికై సబ్సిడీ రుణాలు సంవత్సరానికి 1000 కోట్లు కేటాయించాలని బిజేపీ డిమాండ్ చేయడం జరిగింది. మండల పార్టీ ఈరోజు కొమురవెల్లి ఎమ్మార్వో కి మెమోరాండం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కనకయ్య మండల ఉపాధ్యక్షులు వంగ శివారెడ్డి మద్దికుంట కరుణాకర్ బ్రాహ్మణపల్లి బాబు యువమోర్చా అధ్యక్షుడు సానాది కర్ణాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు చారి, బూత్ అధ్యక్షులు పుల్లం కిష్టయ్య గౌడ్, మూటకోడూరు శ్రీనివాస్ చారి, కొంతం రాజు పాల్గొన్నారు.

# అధికారుల నాయకుల సహకారం మరువలేనిది.

అక్షర విజేత తల్లాడ:అధికారుల నాయకుల ప్రజల సహకారం మరువలేనిది అని తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అన్నారు. గత ఐదు సంవత్సరాల పదవిలో అధికారులు నాయకులు ప్రజలు ప్రజా పాలనలో తనకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారని పదవి శాశ్వతం కాదు ప్రజాసేవే శాసితవాణి సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో అన్నారు.నాకు వేరే వ్యాపకాలు లేవు కేవలం ప్రజాసేవే నా వ్యాపకం తప్ప ఏదేమైనా మీరిచ్చిన సహకారం సహాయత నేనెన్నటికీ మర్చిపోలేని మీరిచ్చిన ఈ సహకారంతో మీరు ఆశించిన విధంగా నా జీవితాన్ని ప్రజాసేవలో వినియోగించడానికి,మరింత విస్తృతం చేయడానికి నా శక్తి సామర్థ్యాలను మించి పాటుపడతానని ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐదు సంవత్సరాలు పదవి కాలం ముగిసిన సందర్భంగా వారికి ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ నేను ఈ ఐదు సంవత్సరాలు మండలాన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో నడిపించడానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు,నా తోటి ఎంపీటీసీలకు,అధికారులకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఏదైనా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటే దానిని లీడ్ చేస్తున్న వారిది కాదు, వారి సమాచార సిబ్బంది సహకారంతోనే ఫలితాలు ప్రగతిని సాధిస్తాయని మండలంలో ప్రగతిని పరిచయం చేసిన ప్రతి ఒక్క ఎంపీటీసీ,సర్పంచ్ లకు,ప్రజా ప్రతినిధులకు అధికార యంత్రాంగాలు కీలకమని ఇటువంటి సమిష్టి కృషితో పనిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు సభను ఉద్దేశించి అధికారులు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో మన మండలానికి ఒక ప్రొఫెషనల్ పొలిటిషన్ దొరికాడని, అంతేకా కుండా, మండలంలో జనరల్ బాడీ,తదితర సమావేశాలు నిర్వహ ణలో సమర్థవంతంగా నిర్వర్తించేవాడని నిజంగా మాకు విధి నిర్వహణకు ఒక ప్రత్యేక షెడ్యూల్ ఇచ్చి పక్కా ప్రణాళిక బద్ధంగా పనిచేయడానికి దోహదపడ్డారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,జడ్పిటిసి దిరిశాల ప్రమీల, ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి, పాల్గొన్నారు.

# ప్రజలకు అవగాహన కల్పించిన కొమురవెల్లి ఎస్ఐ రాజు గౌడ్



అక్షర విజేత, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామంలో కొమరవెల్లి ఎస్సై రాజు గౌడ్ సోమవారం రోజున గ్రామంలో సైబర్ క్రైమ్, యువత డ్రగ్స్, చెడు అలవాట్లకు గురవకుండా మద్యం తాగి వాహనాలు నడప రాదని హెల్మెట్ కంపల్సరిగా పెట్టుకోవాలని మహిళల పట్ల జరుగుతున్న దాడుల పైన అనేక విషయాలపై గ్రామపంచాయతీ వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. కొమురవెల్లి తహసిల్దార్ లక్ష్మీనారాయణ గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట కు విరాళం అందజేత

జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు

అక్షర విజేత గద్వాల బ్యూరో జోగులాంబ గద్వాల జిల్లా



నియోజకవర్గ గద్వాల మండల అనంతపురం గ్రామంలో జరిగే శ్రీ జములమ్మ మరియు పరుశరామస్వామి విగ్రహ ప్రతిష్టకు జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు గ్రామస్తులకు మరియు ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా నగదును అందజేశారు..ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అంగడి బసవరాజ్,తిరుమలేష్, కురువ చిన్న అమీన్, ఓది నారాయణ,కురువ హుస్సేన్, కురువ చిన్న శేషన్న, రహీం,కామేష్,మరియు గ్రామస్తులు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సిద్దిపేట పట్టణంలో... స్వచ్ఛదనం... పచ్చదనం

అక్షర విజేత సిద్దిపేటకార్యక్రమాన్ని 23వ వార్డులో భారత్ నగర్ లోని కల తిరుగుతూ స్థానిక నాయకులు ఎస్ హెచ్ జి లు వార్డు యూత్ కమిటీ సభ్యులతో కలసి పర్యటిస్తూ వార్డు ప్రజలకు తడి పొడి హానికరమైన చెత్తను వేరు చేయు విధానము చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకం కరుణాకర్ ప్రబోజి దయాకర్ వడ్డేపల్లి సూర్యనారాయణ.అత్తిలి కృష్ణ.ప్రకాష్ శ్రావణ్ కుమార్ వాడు అధ్యక్షులు రవి ఆర్పి లావణ్య ఏఎన్ఎం శ్రీవాణి ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది సదా మీ సేవలో మీ నాయకం లక్ష్మణ్ 23 వ వార్డు కౌన్సిలర్

# మున్సిపల్ చైర్మన్ ను కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్

అక్షర విజేత గద్వాల్ టౌన్ గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చిన దశరథం సోమవారం గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ ని వారి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ కేశవ్ నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ గద్వాల పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీను కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.కోటేష్ నాగులుయాదవ్ క్రాంతి కమ్మరిరాము వడ్డేకృష్ణ గాంధీ మరియు తదితరులు ఉన్నారు.

అక్షర విజేత

## ఎమ్మెల్యే ని కలిసిన మున్సిపాలిటీ కమీషన్



అక్షర విజేత గద్వాల బ్యూరో గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఇటీవలే గద్వాల మున్సిపల్ నూతన కమిషనర్ దశరథం బాధ్యత స్వీకరించి సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి ,నాగిరెడ్డి ,నరహరి శ్రీనివాసులు, సాయి శ్యామ్ రెడ్డి, రామకృష్ణ శెట్టి, దౌలు, రిజ్వాన్, కృష్ణ, సుధాకర్, బంగి సుదర్శన్, నాయకులు మోబిన్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారెడ్డి ని పరామర్శించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



అక్షర విజేత అలంపూర్అలంపూర్ నియోజకవర్గంలోని మనోపాడ్ మండల పరిధిలోని జల్లాపురం గ్రామానికి చెందిన చిన్నారెడ్డి కి యాక్సిడెంట్ అవడం జరిగిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం నింపారు .బిఎమ్మెల్యే తో పాటు మాజీ ఎంపీపీ అశోక్ రెడ్డి,కర్ణ సింహారెడ్డి,పుల్లూరు రఘురెడ్డి,మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు గోపాల్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

## బీరప్ప ,బోనాల,మహెూత్సవంలో జమ్మ మౌనిక రాజు.

అక్షర విజేత ఇబ్రహీంపట్నంరంగారెడ్డి జిల్లా,



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధిబట్ల మున్సిపాలిటీ,లో ఘనంగా బీరప్ప బోనాలు పోచమ్మ మహంకాళి అమ్మ బోనాలు సమర్పించారు గ్రామస్తులు కోరిన కోరికలు తీర్చే ఊరదేవతకు మొక్కులు తీర్చేందుకు మహిళలు బోనం సమర్పించారు అధిబట్ల లో పోతురాజుల విన్యాసాలతో డప్పుల దరువు వేసుకుంటూ డోలు భజాలతో ఊరేగింపు నిర్వహిస్తూ బీరప్ప బోనాలు సమర్పించారు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో జమ్మ మౌనిక రాజు, జమ్మ శ్రీశైలం ,బల్లం యాదగిరి కోరే కళమ్మ జంగయ్య, కోరే శివయ్య బ%శీ%డ రాజు,కుల పెద్దలు పాల్గొన్నారు

# రైతు రుణమాఫీ విషయంలో గద్వాల,అల్లంపూర్ నియోజకవర్గం రైతులు కర్నూల్ బ్యాంకులో తీసుకున్న రుణాలు కూడా ప్రభుత్వ మాఫీ చేయాలి.

### రైతులతో కలిసి కలెక్టరేట్ కు ర్యాలీ గా వెళ్లి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన:-

అక్షర విజేత గద్వాల బ్యూరో:గద్వాల నియోజకవర్గం మరియు అల్లంపూర్ నియోజకవర్గంలోని లిపలు గ్రామాల రైతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్ కెనారా,ఆక్సిస్ మరియు ఇతర బ్యాంకులో ఋరీణాలు తీసుకున్న వాటిని కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతులతో కలిసి కలెక్టరేట్ కు ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ...గద్వాల,అల్లంపూర్ నియోజకవర్గ రైతుల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం విఫలమైందని బాసు హనుమంతు నాయుడు అన్నారు...జోగులాంబ గద్వాల జిల్లా రైతులు కర్నూలుకు దగ్గరగా ఉన్నందున గత 30 సంవత్సరములనుండి కర్నూలు కెనారా,ఆక్సిస్ మరియు ఇతర బ్యాంకులలో నందు,రుణములు తీసుకుంటున్నారు.గత కేసిఆర్ ప్రభుత్వంలో పంట రుణమాఫీ చేసినపుడు కూడా రైతులకు కర్నూలుకు చెందిన వివిధ బ్యాంక్షల్లో రుణమాఫీ అయిందీ...ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు రుణమాఫీ గురించి మ్యానిఫెస్టోలో చెప్పినప్పుడు ఇతర రాష్ట్రాలలో ఉన్న పంట రుణాలు చెల్లవని చెప్పలేదు కానీ ప్రభుత్వ రైతులకు



ఎలాంటి రుణమాఫీ చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు...గత ప్రభుత్వములైన రుణమాఫీ,ఈ ప్రభుత్వంలో ఎందుకు ఋణమాఫీ కావడం లేదని ప్రశ్నించారు.... వెంటనే జిల్లా రైతులు కర్నూల్ బ్యాంకులో తీసుకున్న ఋణలను ప్రభుత్వం వెంటనే మాఫీ చేయాలని బాసు హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు....

ఈ కార్యక్రమంలో పల్లెపాడు శంకర్ రెడ్డి,ఆత్మలింగారెడ్డి,భాస్కర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,అంగడి బసవరాజ్,శ్రీరాములు, కురవ పుల్లయ్య,మస్తాన్,తిరుమల్,కె. కృష్ణయ్య,చందు,బి. కృష్ణయ్య నాయుడు,శేషన్న,వెంకటస్వామి బసవరాజ్,కామేష్,పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు...

# తెలంగాణ స్కిల్ వర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

### వెల్లడించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అక్షర విజేత మహేశ్వరంప్రజాప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక 'తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ'కి చైర్మన్‌గా ప్రఖ్యాత పారిశ్రామికవేత్త, దాత, మహీంద్రా గ్రూప్ అధినేత పద్మభూషణ్ ఆనంద్ మహీంద్రా,వ్యవహరిస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి, ఆదివారం న్యూజెర్సీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ స్కిల్ యూనివర్సిటీకి చైర్మన్‌గా వ్యవహరించడానికి ఆనంద్ మహీంద్రా, అంగీకరించారని, కొద్ది రోజుల్లోనే వారు బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు.తెలంగాణ యువతను ప్రపంచంలోనే ఉత్తమ నైపుణ్యం కలిగినవారిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటైన తెలంగాణ స్కిల్ యూనివర్సిటీకి అంతర్జాతీయంగా పేరున్న ప్రముఖుడినే అధినేతగా నియమిస్తామని ముఖ్యమంత్రి, ఇటీవల అసెంబ్లీలోనూ ప్రకటించారు. ఆనంద్ మహీంద్రా, ఇటీవల హైదరాబాద్ లో ముఖ్యమంత్రి,తో సమావేశమైన సందర్భంలోనూ తెలంగాణ స్కిల్ యూనివర్సిటీపై చర్చలు జరిపారు.



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజవర్గం కందుకూరు మండల్ ముచ్చర్ల కేంద్రంగా అభివృద్ధి కానున్న ఫ్యూచర్ సిటీ పరిధిలో బ్యాగరికంచె వద్ద తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ భవనానికి ముఖ్యమంత్రి గతవారం శంకుస్థాపన చేశారు. యూనివర్సిటీలో 17 రకాల కోర్సుల్లో ఏటా 20వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, సర్టిఫికేట్ ఇవ్వడంతోపాటు ఆయా కంపెనీల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కల్పించే ఏర్పాటు చేశారు.

రాబోయే సంవత్సరాల్లో ఏడాదికి లక్ష మందికి శిక్షణ ఇచ్చేలా స్కిల్ వర్సిటీని విస్తరించనున్నారు. బ్యాగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఈ ఎస్ సిఐ భవంతి నుంచి స్కిల్ యూనివర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి.

# బోడపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం-

అక్షర విజేత ఖమ్మం టౌన్ :-బోడేపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడేపూడి.రాజా చల్లగొండ్ల. అభినయశ్రీ అను పేద విద్యార్థి జాతీయ స్థాయిలో కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచినందుకు ఆమెకు తన వంతు సహాయముగా 10,000/-రూపాయలు బహుమతిగా ఇచ్చి ఆమెను అభినందించారు . ఆమె ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆమెకు ముందు ముందు ఎటువంటి సహాయం అయినా చేస్తాననీ రాజా ప్రకటించారు . తరువాత మీడియాతో మాట్లాడుతూ రేపు జరగబోయే యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో తనను తన తరుపున పోటీలో ఉన్న కాంగ్రెస్ యువ నాయకులను గెలిపించాలని కోరారు . నాయకులు , మంత్రులు గ్రౌండ్ లెవెల్ లో కష్టపడుతున్న యువకులను చేరదీసి కాంగ్రెస్ పార్టీలో వారి ఎదుగుదలకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో రాజా గారితో పాటు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

అక్షర విజేత నర్సంపేట నర్సంపేట పట్టణంలోని సాయిబాబా దేవాలయం వద్ద కార్యక్రమం ప్రారంభం చేయడానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వచ్చి మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి స్వచ్ఛదనం- పచ్చదనం గురించి వివరించి చెప్పడం జరిగింది అనంతరం. నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డులో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించిన శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూత్వరలోనే మంత్రివర్యుల చేతుల మీదుగా మెడికల్ కళాశాలను ప్రారంభిస్తామన్నారు. ఈ విద్య సంవత్సరం వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి క్లాసులు ప్రారంభిస్తామని అన్నారు అదేవిధంగా వైద్య బృందంతో కలిసి కాలేజీ మొత్తం తిరుగుతూ అన్ని భవనాలను మరియు వైద్య పరికరాలను పరిశీలించారు త్వరలోనే వైద్య కళాశాలను (ఆసుపత్రి )ప్రారంభించి ప్రజలందరికీ అందుబాటులోకి తెస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఓ బి సి జిల్లా చైర్పర్సన్ ఓర్సు తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ గకౌన్సిలర్ ఓర్సు అంజలి అశోక్ బత్తిన రాజేందర్ పెండెం రామానంద్ లక్ష్మీ ఎలగంటి విజయ్ మరియు ములకల సాంబయ్య వినోద మరియు వైద్య సిబ్బంది మరియు ప్రజా ప్రతినిధులు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నాయకులు కార్యకర్తలు మరియు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com